


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 06-06-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 256 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కేంద్రం భయపెడితే

# భయపడేదిలేదు

- కట్టుబట్టలతో బయటపడ్డాం
- అమరావతిని అభివృద్ధి చేసుకున్నాం
- కుట్రలు చేస్తే వదిలిపెట్టం
- అమలాపురంలో నవనిర్మాణ దీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక





అమలాపురం: రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో అమరావతికి వచ్చాక సొంత కష్టం, తెలివితేటలు, సమష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళు ,న్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో నవనిర్మాణ దీక్ష బహిరంగ సభలో ప్రసంగించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇచ్చి ఉంటే ఇంకా రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి పథంలో తరువాయి 2లో

## ఎప్పటికీ చంద్రబాబే సీఎం

వేల్పూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటికీ, ఎప్పటికీ చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించిన నవనిర్మాణ దీక్షలో తరువాయి 2లో

## చిదంబరానికి ఊరట!

దిల్లీ: కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరానికి దిల్లీ హైకోర్టులో మళ్లీ ఊరట లభించింది. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరానికి జులై 10 వరకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించింది. ఆయనను జులై 10 తరువాయి 2లో

## మల్లాడి ప్రజలకు ఒకవరం

- అద్భుతాల సృష్టికర్త! నిస్వార్థ ప్రజాసేవకుడు!!
- మల్లాడి పుట్టిన రోజు వేడుకలకు ప్రముఖుల రాక



యానాం : పువ్వు పుట్టగానే పరిమణాలు వెదజల్లుతుందని రాజకీయాలలో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో ఉన్నతమైమ, అద్భుతమైన సేవలందిస్తూ ప్రజల హృదయాలలో గుడి కట్టుకుని ప్రజల ఆరాధ్యుడిగా, పుదుచ్చేరి ఆరోగ్య, పర్యాటక, మత్స్య, క్రీడలు, కళలు, పౌర విమాన యాన మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రజలకు ఒక వరంలా ఉన్నారనడంలో ఎటువంటి ందేహం లేదని ప్రజలు కొనియాడుతున్నారు. అద్భుత కట్టడం "ఒబిలిక్ టవర్" గిరియంపేటలో రిలయన్స్ సంస్థ ద్వారా సుమారు 30 కోట్లతో నిర్మించి యానాంకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చారు. అలాగే తరువాయి 6లో

## ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- ప్రమోషన్ల సమయంలో రిజర్వేషన్లు కొనసాగించాలి
- చట్టాన్ని అనుసరించి ముందుకెళ్లాలి
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ: అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ల సమయంలో రిజర్వేషన్‌ను కొనసాగించాలని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన బెంచ్ ఈ వ్యవహారంపై స్పష్టత ఇచ్చే వరకూ యథాతథంగా ప్రమోషన్లపై రిజర్వేషన్‌ను కొనసాగించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. కేంద్రం కూడా రిజర్వేషన్‌ను కొనసాగించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని.. హైకోర్టుల్లో భిన్నమైన తీర్పులు రావడంతో తరువాయి 2లో

## అధికార మదంతో టీడీపీ నేతలున్నారు



గుంటూరు : టీడీపీ నేతలు అధికార మదంతో ప్రవర్తిస్తున్నారని తరువాయి 2లో

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750






# ప్రజాక్షేత్రంలో చంద్రబాబు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల

విజయనగరం : ప్రజాక్షేత్రంలో చంద్రబాబు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ రోజు (మంగళవారం) ఉదయం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు ఏండ్ల క్రితం ప్రజలను బూటకపు హామీలతో నమ్మించి చంద్రబాబు వంచించారు అని అన్నారు. చంద్రబాబు చేసిన మోసాలను ఎండగడుతూ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజలు తరపున పోరాటం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు బీజేపీతో కలిసి రాష్ట్ర ప్రజలను ఆశల పల్లకి ఎక్కించి, తాను గద్దెనెక్కి ప్రజలను , అన్నివర్గాల వారిని మోసం చేసి ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారు. చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీతో కాపురం చేసి వాస్తవాలు తెలుసుకోవడానికి చంద్రబాబుకు నాలుగేళ్లు పట్టిందా అని ప్రశ్నించారు. రెండు ఎకరాలు ఉన్న చంద్రబాబు రెండు వేల ఎకరాలకు ఎదిగిన వైనం ప్రజలకు తెలియనిది కాదన్నారు. ఎన్ని కల సమయంలో 600కు పైబడి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నెర వేర్చక పోగా ప్రజలను వంచించారు అని అన్నారు. చంద్రబాబు నాయుడు 23 సార్లు కోర్టుల నుంచి స్టే తెచ్చుకున్న సంగతి ప్రజ లందరికీ తెలుసునన్నారు. చంద్ర బాబు దోచి పెడుతూ ఉంటే, లోకేష్‌బాబు దాచి పెడుతున్నాడని, ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని అన్నారు.



## పకృతి సంపద పరిరక్షణ బాధ్యత అందరిది

### జిల్లా న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



విజయనగరం: (లీగల్): పర్యావరణం, పకృతి సంరక్షణ పకృతి సంపద రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా జడ్జి ఆలపాటి గంగాధర్ అన్నారు. పర్వారణ దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. స్థానిక అటవీశాఖాధికారి కె.వేంకటేశ్వరరావు సహకారంతో మొత్తం 60 మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యతను అందరూ తీసుకో వాలని కోరారు. మొక్కలు కాపాడడం వల్ల పర్యావరణ కాలుస్యాన్ని అరికట్టవచ్చని, జీవరాశు లు అంతరించిపోకుండా కాపాడ గలమని తెలిపారు. సంబంధిత అధికారులు కూడా మొక్కలను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎ.వర ప్రసాద్, ఇ.భీమారావు, కె.రాంబాబు, అబ్దుల్ షరీఫ్, పలువురు న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా మంగళ వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్య క్రమంలో భాగంగా జిల్లా న్యాయ సేవా సంస్థ అటవీశాఖ కార్యాలయంలో పర్యా వరణం , వాతావరణ కాలుష్యంపై సదస్సు నిర్వహించింది. ఇందులో సంస్థకార్యదర్శి ఎం.శ్రీహరి మాట్లాడుతూ మొక్కలు, పచ్చదనం, అటవీ సంరక్షణ వల్ల ప్రకృతి సంపద పెరిగి వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. అలాగే నిషేదిత వస్తువుల విని యోగాన్ని మానుకోవాలని కోరారు. వాతావరణ కాలుష్యం వల్ల జీవరాశుల మనుగడ విపత్తు నుంచి తప్పించవలసిన, కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికాఉలు కె.వేణు గోపాలరావు, కె.శ్రీనివాసరావు, టి.రాజా బాబు, డి.గంగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి ఏర్పాట్లు

విజయనగరం: జాతిపిత మహాత్మ గాంధీ 150 ఏళ్ళ ఉత్వఆన్ని పురస్కరించుకుని పట్టణంలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కన్వీనర్ డాక్టర్ పారినాయుడు, సంస్థ అధ్య క్షులు రొంగలిపోతన్న తెలిపారు. ఇందుకు జిల్లా ప్రతి నిధులు కె.ఆర్.డి.ప్రసాద్, పెద్దింటి అప్పారావు, లెంక వేంకటస్వామి, వై.సత్యం, కడలి ప్రకాశరావు, పి.అప్పలనాయుడు, సయ్యద్ భాషా, టి.శివ కేశవరావు, పి.డి.కామేశ్వరరావు, అప్పల నర సయ్య, దవళ సర్వేశ్వరరావు, డా.పి.వి.ఎల్. సుబ్బా రావు, పి.వి.నరసింహరాజు, కృష్ణంరాజు, సూర్య లక్ష్మి, త్రినాధ్‌ప్రసాద్, తిరుపతి నాయుడు, చిన్నం నాయుడు, బసవ మూర్తిలతో విగ్రహ నిర్మా కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. స్థల సేకరణకు మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మీషనర్ లకు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.

## ఈనెల 7వ తేదీన శాంతి ర్యాలీ..

విజయనగరం: అవినీతి, లంచగొండితనం, మహిళలపై అత్యాచారాలకు నిరసనగా ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామని సంస్థ జిల్లా అధ్యక్షులు రొంగలి పోతన్న తెలిపారు. 1893 జూన్ 7వ తేదీన దక్షిణాఫ్రికాలో శేత జాతీయులు గాంధీజీని అవమానించి రైలు నుండి బయటకు గెంటి వేసి అవమానించిన దినం కావటం వల్ల ఆ దినాన్ని శాంతి దినంగా ప్రకటిస్తూ స్థానిక కోట నుంచి గంటస్తంబం మీదుగా కన్యకాపరమేశ్వరి టెంపుల్ వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించటం జరగుతుందన్నారు. గాంధేయవాదులు, ఉపాధ్యాయులు శాంతికాముకులు ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పోత్న ఒక ప్రకటనలో కోరారు.

## ఫార్మసీ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

విజయనగరం: ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌కు చెందిన హెటిరో డ్రగ్స్ మరియు శ్రీకృష్ణా ఫార్మసీ కంపెనీలు ఎం.ఆర్.ఇ.జి.కళావాలలో ఫార్మ కంపెనీలకు చెందిన ఉద్యోగాల ఎంపికజరుగుతుందని కళాశాల సంచాలకులు డాక్టర్ భాస్కర ఎడ్డి తెలిపారు. బిఎస్సీ కెమిస్ట్రీ పాస్, లేదా ఫెఇల్, బి.ఎ, బి.కాం, ఇంటర్ ఆల్ గ్రూప్స్, ఐ.టి.ఐ. డిప్లమో ఆల్ ట్రేడ్స్ ఉత్తీర్ణులైన 25 ఏళ్ళకు మించిన అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. విజయనగరం:ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌కు చెందిన హెటిరో డ్రగ్స్ మరియు శ్రీకృష్ణా ఫార్మసీ కంపెనీలు ఎం.ఆర్.ఇ.జి. కళావాలలో ఫార్మ కంపెనీలకు చెందిన ఉద్యోగాల ఎంపిక జరుగు తుందని కళాశాల సంచాలకులు డాక్టర్ భాస్కర ఎడ్డి తెలిపారు. బిఎస్సీ కెమిస్ట్రీ పాస్, లేదా ఫెఇల్, బి.ఎ, బి.కాం, ఇంటర్ ఆల్ గ్రూప్స్, ఐ.టి.ఐ. డిప్లమో ఆల్ ట్రేడ్స్ ఉత్తీర్ణులైన 25 ఏళ్ళ కుమించిన అభ్రర్ధుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఎంపిక కాబడిన అభ్యర్ధులకు ఎస్.డి.ఎస్, సి.ఎం.ఎస్‌కంపెనీలలో 35-40 రోజులపాటు ఫార్మారంగంలో శిక్షణ ఉంటుందని తెలిపారు. తదుపరి ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నెం. 841918131, 0441610909 నెంబర్లును సంప్రదించవచ్చని తెలిపారు.

# చైర్మన్ల పనితనానికి జీవో279 ప్రామాణికం

## అమలు చేయని వారికి అవకాశం లేనట్లే

విజయనగరం : ప్రైవేటు పారిశుధ్య కార్మికులకు ఒక వరంలా భావిస్తున్న జీవోనెంబరు 279 అమలుపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. ఈ జీవో అమలు విషయంలో ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల్లో ఉన్న పురపాలక సంఘాలు కొన్ని ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో యంత్రాంగం స్పందించింది. నిజానికి ఈ జీవో ప్రైవేటు పారిశుధ్య కార్మికులకు ఒక వరంలా పరిణమించింది. ప్రారంభంలో ఇదే జీవో పారిశుధ్య కార్మికులకు శాపమైంది. ఈ కారణంగానే పలువురు పారిశుధ్య కార్మికులు ఈ జీవో అమలుపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇటీవల ఈ జీవోలో కొన్ని మార్పులు, చేర్పులు చేయడంతో పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శాశ్వత పారిశుధ్య కార్మికులకు ఏరకమైన వేతనాలు, ప్రయోజనాలు కల్పించడం జరిగిందో వాటినే ప్రైవేటు పారిశుధ్య కార్మికులకు కూడా ఈ జీవో కల్పించింది. దీనిని సత్వరం అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం చొరవచూపింది. ఈమేరకు అన్ని పురపాలక సంఘాలకు కూడా ప్రత్యేక ఆదేశాలను కూడా జారీ చేసింది.

**అమలు చేయని చైర్మన్‌లకు చెక్ :**

అయితే ఈజీవోని అమలు చేయడంలో పలు పురపాలక సంఘాల చైర్మన్‌లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కారణం తెలియదుకానీ ఈ జీవోని తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోంది. ప్రభుత్వం ఆసక్తి చూపించినా చైర్మన్‌లు మాత్రం దీనిపై ఏమాత్రం దృష్టి సారించడం లేదు. నిజానికి ఈ జీవోని జారీ చేయడం ద్వారా పారిశుధ్య కార్మికులకు ప్రయోజనం చేకూర్చడం వెనుక ప్రభుత్వం దూరాలోచన చేసింది. తద్వారా పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం వైపు తిప్పుకొనే రాజకీయ ప్రయోజనం కూడా లేకపోలేదు. కానీ క్షేత్రస్థాయిలో పురపాలక సంఘాల చైర్మన్‌లు దీనిపై దృష్టిసారించకపోవడంతో ప్రయోజనం కన్నా నష్టమే ఎక్కువ కలిగే అవకాశాలు ఏర్పడ్డాయి. దరిమిల ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పురపాలక సంఘాల్లో ఈ జీవో అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని పలు పురపాలక సంఘాల్లో ఆయా చైర్మన్‌లు ఈజీవోని అమలు చేయడం లేదు. దీంతో ప్రభుత్వంపై వ్యతిరేక, నిరసన ప్రభావం రోజురోజుకు ఎక్కువవుతున్నట్లు గుర్తించారు. ప్రభుత్వం జీవో జారీ చేసినా దానిని అమలు చేయాల్సిన బాధ్యత చైర్మన్‌లదే. చైర్మన్‌లు అమలు చేయకపోతే ఏ ఉద్దేశ్యంతో ప్రభుత్వం జీవో జారీ చేసిందో అది అమలు కాదు. రాజకీయంగా ఇది ప్రభుత్వ పాలనపై ప్రభావం చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లాలోని పురపాలక సంఘాలు ఈజీవోపై శీతకన్నువేశాయి. చైర్మన్‌లు ఈజీవోని పట్టించుకోవడం లేదన్న విషయాన్ని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి వెళ్లింది. ఏ చైర్మన్‌లైతే ఈజీవోని నిర్లక్ష్యం చేసి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారో వారిజాబితాను రూపొందించినట్లు తెలిసింది.

వారు అదే ధోరణిలో కొనసాగితే రానున్న ఎన్నికల్లో పార్టీ తరపున అవకాశం ఇవ్వకుండా చేయాలని కూడా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏ చైర్మన్ అయితే ఈజీవోను అమలు చేసి ప్రభుత్వానికి తద్వారా పార్టీకి రాజకీయ లబ్ధి చేకూర్చుతారో వారికి వచ్చే ఎన్నికల్లో ప్రత్యేక అవకాశం కల్పించాలని కూడా అధిష్టానం యోచిస్తున్నట్లు భోగట్ట. వచ్చే ఎన్నికల్లో ఎవరికి అవకాశం ఇవ్వాలి, రాజకీయంగా ఎవరిని దూరంగా ఉంచాలి అన్నదానికి పురపాలక సంఘాల పరిధిలో ఈ జీవో అమలే ప్రమాణికంగా తీసుకోనున్నట్లు తెలిసింది. ఇదే నిజమైతే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పలువురు చైర్మన్‌లకు మళ్లీ అవకాశం లేనట్లే.

# గిరిజనుల ఉపాధిపై పిడుగుల బీభత్సం

**- పులిగుంటవలసలో 20 మేకలు మృతి - ఏజెన్సీలో పశువులు, వృక్ష సంపదకు ముప్పు**



పాచిపెంట : ఇటీవల సంభవిస్తున్న వర్షంతో పాటు ఉరుములు, మెరుపులతో పాటు విపరీతంగా పడుతున్న పిడుగులు కారణంగా సామాన్యలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. రెక్కాడితేకాని డొక్కాడని దీనజనులు ఎండ, వానలకు ఓర్చి కష్టం చేయాల్సి ఉంది. కాని ఇటీవల విచ్చలవిడిగా అపరిమితంగా పడుతున్న పిడుగులు, సంభవిస్తున్న మరణాలతో సామాన్యులు ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో గిరిజనులు భయంతో వణికిపోతున్నారు. సోమవారం సాయంత్రం బాగా పొద్దుపోయిన తర్వాత ఏజెన్సీ కొండ ప్రాంతంగా ఉన్న పద్మాపురం పంచాయతీ పులిగుంటవలస గ్రామంలో ఒక్కసారిగా మేకలు మందపై పిడుగుపడడంతో 20 మేకలు అక్కడికక్కడే మరణించాయి. సంఘటన జరిగిన సమయం చీకటి పడుతుండడంతో సమాచారం మండల కేంద్రా నికి లభించలేదు. ఈ సంఘటన సరాసరి పులిగుంట వలస గ్రామం పక్కనే జరగడంతో అక్కడి ప్రజలు గుండెలు అరచేతిలో పెట్టుకొని గడిపినట్లు తెలిపారు. మేకలు మేతకు వెళ్లి వర్షం కురియడంతో వాటి గూటికి చేరుకున్నా యని బాధితులు దుమ్మరి నూకరాజు, కిరసాన పెంటయ్యలు తెలిపారు. ఒకే సమూహంగా ఉన్నచోటనే పిడుగుపడగా మనుషులు కొంత దూరం కావడంతో పెద్ద ప్రాణహాని మనుషులకు తప్పిందని వారు తెలిపారు. ఇటీవల వెలుగు పథకం కింద తమ కుటుంబంలో గల మహిళలకు జీవనోపాధి పథకం కింద మేకలు పెంపకం కొరకు రుణాన్ని మంజూరి జరిగిందని తెలిపారు. వాటిని ఎండ, వానలకు ఓర్చి పెంచి వాటి నుండి రానున్న రోజుల్లో మంచి ఫలితం లభిస్తుందని ఆశపడ్డామని వారు తెలిపారు. కాని పిడుగులు రూపంలో తమాశలపై నిప్పులు పోసిందని గిరిజనులు తెలిపారు. ఇలాగే పశువుల, మేకలు, గొర్రెలు పెంపకందారులు ప్రస్తుతం పడుతున్న పిడుగుదాటికి బంబేలెత్తిపోతున్నారు. ఎక్కడికి వృత్తిపరంగా వెళ్లినా, వ్యవసాయ పనులు కొరకు వెళ్లిన తిరిగి ఎలా వస్తామోననే భయం వారిని వెంటాడు తుంది. ఇలా ఉండగా సోమవారం సాయంత్రం పాచి పెంట మండల కేంద్రం పరిసరాల్లో పిడుగుపడిందని అందువల్ల విద్యుత్ పరికరాలు చాలా మేరకు ధ్వంసమయ్యాయని బాధితులు తెలిపారు. సాలాపు వీధి, మేదరవీధి, దాసరివీధి, తులసినాయుడు వీధి, నాయుడువీధి, తదితర ప్రాంతాల్లో ఫ్యాన్లు, టివిలు, ఇన్వెర్టర్లు,బల్బులు ధ్వంసమైనట్లు బాధితులు తెలిపారు. విపరీతంగా కురుస్తున్న పిడుగులతో ఏమిచేయలేని పరిస్థితి ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కేంద్రం భయపెడితే ఇదివరకులా భయపడేది లేదు

ముందుకెళ్లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే పట్టుదల ప్రజల్లో రావాలని కోరారు. కేంద్రం భయపెడితే భయపడే పరిస్థితుల్లో లేమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 3500 కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉన్నా ఇంకా ఇవ్వలేదన్నారు. ఇవ్వాల్సినవి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌ను అడ్డగోలుగా విభజిస్తే.. భాజపా నమ్మక ద్రోహం చేసిందని మరోసారి సీఎం ఆరోపించారు. ఎవరైనా తెలుగు ప్రజలపై కుట్రలు చేస్తే వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

చట్టంలో పెట్టినవి ఎందుకు అమలుచేయరు?

రాష్ట్ర విభజన చట్టంలో పెట్టినవి ఎందుకు అమలు చేయరని భాజపా నేతృత్వంలోని కేంద్రాన్ని సీఎం ప్రశ్నించారు. చెప్పినవన్నీ అమలు చేస్తే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. విశాఖలో రైల్వేజోన్ చట్టంలో పెట్టినా దానికి అతీగతీ లేకుండా పోయిందన్నారు. అలాగే ఆయిల్ రిఫైనరీ, గిరిజన వర్సిటీ.. ఇలా అనేకం రావాల్సి ఉందన్నారు. రాష్ట్రానికి రావాల్సినవి ఇవ్వకుండా అభివృద్ధి జరగకుండా అడుగడుగునా అడ్డం పడుతున్నారని ఆరోపించారు.

పవన్ యూటర్న్ తీసుకొని మాట్లాడుతున్నారు!

ఇటీవల కాలంలో జనసేన అధినేత పవన్ కూడా వచ్చి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని చంద్రబాబు చెప్పారు. మొన్నటివరకు ఆయన బాగానే ఉన్నారని ఇప్పుడు మాత్రం యూటర్న్ తీసుకొని మాట్లాడుతున్నారని తెలిపారు. తానెప్పుడైతే భాజపాతో విభేదించానో అప్పట్నుంచి తనపై వ్యక్తిగతంగా, తమ పార్టీపైనా, ఎమ్మెల్యేలపైనా పవన్ ఇష్టానుసారంగా మాట్లాడే పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. ఆ రోజు మోదీ ఏం చెప్పారు? ఇప్పుడు చేసిందేమిటి? అని నిలదీశారు. కేంద్రం సహకరించకపోయినా తాను చెప్పిన ప్రతిదాన్నీ అమలుచేసుకుంటూ అభివృద్ధి వైపు వెళ్తున్నామే తప్ప ఎక్కడా వెనకడుగు వేయలేదన్నారు.

వచ్చే ఎన్నికల్లో భాజపా గెలిచే అవకాశంలేదు

భవిష్యత్తులో కేంద్రంలో భాజపా అధికారంలో రాదని, గెలిచే పరిస్థితి లేదని చంద్రబాబు అన్నారు. మళ్లీ తెదేపానే కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతుందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం 25 మంది ఎంపీలను తెదేపాకు ఇవ్వాలని ప్రజల్ని కోరారు. వెంకన్న పవిత్రతను అపవిత్రం చేయాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోరని హెచ్చరించారు.

సీఎం చంద్రబాబు పర్యటన సాగిందిలా..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో పర్యటించారు. నవ నిర్మాణ దీక్షలో భాగంగా అమలాపురం కిమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హెలికాప్టర్‌లో అమలాపురం చేరుకున్న చంద్రబాబుకు జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు అక్కడి నుంచి నల్లవంతెన వద్దకు చేరుకుని, నల్లవంతెన నుంచి ఎర్రవంతెన వరకు సుమారు రూ.11కోట్ల వ్యయంతో నిర్మించిన ఓఎన్జీసీ రిటైనింగ్ వాల్‌ను ప్రారంభించారు. అనంతరం సమీపంలోని ఏర్పాటుచేసిన ఎన్టీఆర్, మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ విగ్రహాలను ఆవిష్కరించారు. ఆ తర్వాత నూతనంగా నిర్మించిన సమనస గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రంగాపురంలోని పురాతన శివాలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు.

1500 మందితో బందోబస్తు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ ఆధ్వర్యంలో సుమారు 1500 మంది పోలీసులు అమలాపురంలో బందోబస్తు నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి కార్యక్రమం వద్ద డీఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

ఇన్నాళ్లూ నిలుపుదల చేసినట్లు కోర్టుకు వివరణ ఇచ్చింది. అయితే చట్టాన్ని అనుసరించి ముందుకెళ్లాలని కేంద్రానికి సూచించిన ధర్మాసనం, ఏ చట్టాన్ని అనుసరించాలన్న దానిపై మాత్రం స్పష్టతనివ్వకపోవడం గమనార్హం. ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి రిజర్వేషన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఢిల్లీ హైకోర్టు గతంలో తోసిపుచ్చింది. దీంతో కేంద్రం ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టులో ఇవాళ విచారణ జరిగిన అనంతరం వెల్లడించిన తీర్పు సారాంశమిది.

## అధికార మదంతో టీడీపీ నేతలున్నారు

వైకాపా అధికార ప్రతినిధి అంబటి రాంబాబు మండిపడ్డారు. సహజ వనరులను అడ్డంగా దోచుకుంటున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ ఆగడాలకు అధికారులు వంత పాడుతున్నారని అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు కొడుకు లోకేష్ బాబుకు కప్పం కడుతూ మైనింగ్ పేరుతో శ్రీనివాస్ అందినంత దోచుకుంటున్నారని అంబటి ఆరోపించారు. గురజాలలో ఇంత బహిరంగ దోపిడీ జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.

గురజాల వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి మట్లాడుతూ.. పవిత్రమైన పల్నాడులో గంజాయి, నాటు సారా ఏరులై పారుతోందని ధ్వజమెత్తారు. మైనర్ బాలికపై టీడీపీ నేతలు, కార్యకర్తలు అత్యాచారానికి పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. మైనింగ్ అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే యరపతినేనిపై సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు నిరూపించలేకపోతే రాజకీయం సన్యాసం తీసుకుంటానని మహేష్ రెడ్డి సవాల్ చేశారు.

## ఎప్పటికీ చంద్రబాబే సీఎం

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ... బడుగుల జీవితాల్లో అంబేద్కర్, ఎన్టీఆర్ వెలుగులు నింపారని, వారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయంగా కనిపిస్తోందన్నారు. నాలుగేళ్లు ఓపికగా చూశాకే ఎన్డీయే నుంచి తాము బయటకు వచ్చామని లోకేశ్ తెలిపారు. తెలుగుజాతితో పెట్టుకున్నందునే కర్ణాటకలో ప్రజలు భాజపాకు గుణపాఠం చెప్పారని.. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ పార్టీకి బుద్ధిచెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. 2019లో అసలైన సినిమా రాబోతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## చిదంబరానికి ఊరట!

వరకు అరెస్ట్ చేయొద్దని కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఆదేశించింది. ఇటీవల చిదంబరం ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై జూన్ 5లోగా స్పందించాలని కోర్టు ఈడీని కోరింది. నేటి విచారణలో ఈడీ మరింత గడువు కావాలని అడిగింది. దీంతో కోర్టు ఆయనకు మరికొన్ని రోజులు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించింది. ఈ కేసులో చిదంబరం కొడుకు కార్తి చిదంబరాన్ని కూడా జులై 10 వరకు అరెస్ట్ చేసే అవకాశం లేకుండా కోర్టు తీర్పిచ్చింది. అయితే ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో ప్రశ్నించడానికి ఈడీ చిదంబరానికి సమన్లు పంపించింది. మంగళవారం ఆయన ఈడీ ముందు హాజరు కావాలని కోరింది. కోర్టు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించినప్పటికీ దర్యాప్తు సంస్థలకు విచారణలో సహకరించాలని చిదంబరాన్ని ఆదేశించింది. విచారణకు పిలిచినప్పుడు హాజరుకావాలని తెలిపింది. 2006లో చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ డీల్‌కు సంబంధించి విదేశీ పెట్టుబడుల ప్రమోషన్ బోర్డు ఆమోదం విషయంలో కార్తి చిదంబరం అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. అలాగే ఐఎన్ఎక్స్ మీడియా కేసులోనూ ఇరువురిపై దర్యాప్తు జరుగుతోంది.



**విశాఖ దక్షిణం, 15వ వార్డు ,దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజాదర్బార్‌లో దొండపర్తికి చెందిన దళిత యువతి టేకాటీ శిరీష విజయకుమారి స్పైనల్ కార్డు సమస్యతో బాధపడుతోంది. ఆమె వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 50 వేలు ఎల్‌ఒసిసీ అందించారు. ఈ సందర్భంగా పేదలు ఎవ్వరూ వైద్యం, మందుల ఖర్చులకు ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, గంట్యాడ శంకర రావు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.**

# గీతం ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 05న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పోతిన మల్లయ్యపాలెం లోని శిల్పారామంలో నిర్వహించారు. వాకర్స్‌కు అవగాహన కలిగించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయెజనాలను తెలియజేశారు. ఇనిస్టిట్యూట్ ఆప్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్యావరణశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వై.మారుతి, ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ కె.సురేష్ కుమార్, డాక్టర్ బి.పద్మావతి, జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**జిమ్‌సర్‌లో పర్యావరణ దినోత్సవం :**

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్ ) ఆద్వర్యంలో మంగళవారం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.పి.రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగిస్తూ ప్లాస్టిక్ వాడకం వల్ల మానవాళి మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకంపై నిషేధం ఉన్నా పర్యవేక్షణలేక, ప్రజలలో అవగాహన లేక పరిస్థితి మొదటికి వచ్చిందన్నారు. వివిధ దేశాలలో ప్లాస్టిక్ వాడకం ఏవిధంగా తగ్గుముఖం పడుతొందో వివరించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు హజరయ్యారు.

# డాక్టర్ రామరాజుకు విశిష్ట గౌరవం



ఆంధ్రా యూనివర్సిటీః కృష్ణ ఐవిఎఫ్ క్లీనిక్ వ్యవస్థాపక సంచాలకుడు డాక్టర్ జి.ఏ రామరాజు చెన్నయ్‌లోని శ్రీ రామ చంద్ర మెడికల్ కళాశాల రీ ప్రొడక్టిక్ మెడిసిన్ అడ్జెంక్ట్ ప్రొఫెసర్‌గా నియమితుల య్యారు. వరసగా మూడో పర్యాయం ఆయన ఈ పదవికి నామినేట్ చేయ బడ్డారు. శ్రీ రామచంద్ర మెడికల్ కళాశాల మేనేజి ంగ్ ట్రస్టీ వి.ఆర్. వెంకటా చలం అందించిన వివరాల ప్రకారం డాక్టర్ జి.ఏ రామరాజు వైద్య కళాశాలలో రెండు సంవత్సరాల కాలం రీప్రొడక్టివ్ మెడిసిన్ విభాగంలో అడ్జెంక్ట్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తారు. దేశంలో టెస్ట్‌ట్యూబ్ బేబీ విధానంపై నిపుణుల్లో డాక్టర్ రామరాజు ఒకరన్నారు.

ఆయన అనుభవం, జ్ఞానం తమ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. జెనీవాలోని జస్టుస్-లీబిగ్ విశ్వవిద్యాలాయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రసూతి, గైనకాలజీ విభాగం విజిటింగ్ ప్రొఫెసర్‌గా, ఏయూ బయోటెక్నాలజీ విభాగం గౌరవ ఆచార్యునిగా, హ్యూమన్ జెనిటిక్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యునిగా సేవలు అందిస్తున్నారు. 1996లోనే డాక్టర్ జి.ఏ రామరాజు ఉత్తరాంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో తొలిసారిగా తొలి టెస్ట్‌ట్యూబ్ బేబీకి అందించారు.

## ప్లాస్టిక్ వాడకంతో

# పర్యావరణం మరింత కాలుష్యం



మురళీనగర్ :

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను నిరోధిచాలని ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్‌రావు అన్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా 39వ వార్డు తేన్నేటినగర్‌లో గల తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం అద్వర్యంలో తేన్నెటినగర్ పార్కు అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నిరోధించడం వల్ల భావతరాలను రక్షించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు గుడ్డ సంచులను వాడుకోవడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలని కరపత్రాన్ని ప్రారంభించారు. అనంతరం అతిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ - 4 కమిషనర్ రమణమూర్తి, నగర టిడిపిఉపాధ్యాక్షులు సనపల వరప్రసాద్, తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సంఘం అధ్యక్షులు నంబాళ్ళ ఈశ్వరరావు కార్యదర్శి సీపాన రాము, అర్గనైజర్ మణిదీప్, కుమార్, సంతోష్, శివాజీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**మొక్కల సంరక్షణలో యువత పాత్ర కీలకం**

ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా నరసింహనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేసన్ అద్వర్యంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన నగర ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్ మొక్కలను నాటేరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రతి చోట పచ్చదనం వికసించేటప్పుడు కాలుష్యం దరి చేరదని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న నరసింహనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేసన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ - 4 జోనల్ హెల్త్ అఫిసర్ మురళీమోహన్, నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యాక్షులు సనపల వరప్రసాద్, పూజారి ఉదయ్‌కుమార్, జాతీయ రైల్వే నాయకులు తమ్మినేని నరసింగరావు, జిల్లా భాక్సింగ్ అసోషియేసన్ కోచ్ పప్పల వరహనరసింహం, అసోషియేసన్ అధ్యక్షులు పప్పల రామచంద్రరావు, కోశాధికారి ఎం.అప్పలరాజు, కార్యదర్శి సనపల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాక్షులు రాజు, సహయ కార్యదర్శి పప్పల అమర్‌నాధ్, కార్యవర్గ సభ్యులు లాజరస్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.







# ఆసెట్ కౌన్సెలింగ్ కేంద్రం సందర్శన

## అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యూ. పీజీ కోర్సుల్లో, సమీకృత కోర్సుల్లోప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆసెట్, ఆఈట్ ప్రవేశాల సర్టిఫీకేట్ల పరిశీలన కేంద్రాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మంగళవారం ఉదయం సందర్శించారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించడానికి కేవలం ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంపై వీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అసౌంకర్యం కలగకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వెంటనే బ్యాంక్ కౌంటర్ అదనంగా ఏర్పాటు చేసే వరకు వర్సిటీ వీసీ ఆక్కడే వేచిచూసారు. అదనపు కౌంటర్ ప్రారంభించిన అనంతరం ఆయన అక్కడనుంచి బయలు దేరారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాతంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.







# వైకాపా ఎంపీల నటన అద్భుతం : లోకేశ్



అమరావతి: వైకాపా ఎంపీల రాజీనామాలపై మంత్రి నారా లోకేశ్ ట్విట్టర్లో స్పందించారు. రాజీనామాల విషయంలో వైకాపాది గొప్ప నటన అని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి, భాజాపాతో కుమ్మక్కై ఉప ఎన్నికలు రాకుండా జాగ్రత్త పడటంలో గొప్ప నటన కనబర్చారని విమర్శించారు. రాజీనామా డ్రామాకు గాను వైకాపా ఎంపీలకు భాస్కర్ అవార్డు ఇవ్వాలని వ్యంగ్యంగా విమర్శించారు. వారు సొంత కథతో ఏ1 మరియు అర డజన్ దొంగలు సినిమా తీస్తే బాగుంటుందని లోకేశ్ ఎద్దేవా చేశారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఎలెక్ట్రికల్ పని**

1) ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-132E తేదీ. 31.05.2018

పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో సిల్లజోరి-గిదమ్ మధ్యన డబ్లింగ్‌నకు సంభందించి కుమార్ సోధ్రా (యార్డు మినహాయించి)-గిదమ్ (యార్డు మినహాయించి) 50 TKM కొరకు 25 KV AC OHE డిజైన్, సప్లయి, ఎరాక్షన్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ చేయుటతోపాటు దబ్‌పాల్, కవర్ గావ్ మరియు కక్లూరు వద్ద యార్డు రీమోడలింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 1302.51 లక్షలు, బయాన: ₹ 8,01,260/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు

2) ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-124E తేదీ. 31.05.2018

పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో కొత్తవలస-కోరాపుట్ మధ్యన డబ్లింగ్‌నకు సంభందించి సుకూ (యార్డు మినహాయించి) -పద్యూ (యార్డు మినహాయించి) 57 TKM కొరకు 25 KV AC OHE డిజైన్, సప్లయి, ఎరాక్షన్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 1499.71 లక్షలు, బయాన: ₹ 8,99,860/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (అన్ని టెండర్లకు) 06.07.2018న 1200 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

ఛీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (Con)
భువనేశ్వర్

PR-30/CB/18-19

# విజయభాను

## సంపాదకీయం

### తీరని రైతు సమస్య

దేశంలోని మధ్య, పశ్చిమ రాష్ట్రాలలో సాగుతున్న రైతుల ఆందోళన కొనసాగుచున్నది. ఆందోళన ప్రశాంతంగా సాగుతున్నప్పటికీ, రైతుల్లో ఆగ్రహం ఎంత తీవ్రంగా ఉన్నదో ఈ గాంవ్ బంద్ ఆందోళన వల్ల తెలుస్తున్నది. ఏడు దశాబ్దాలుగా జాతీయ పార్టీలు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యంచేసిన ఫలితమిది. ఈ నెల ఒకటవ తేదీ నుంచి సాగుతున్న ఈ ఆందోళనలో మధ్యప్రదేశ్, హర్యానా, ఉత్తర్రపదేశ్, రాజస్థాన్, పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల రైతులు పాల్గొన్నారు. మొదట ఐదు రాష్ట్రాలలోనే ఆందోళన సాగించాలని భావించినప్పటికీ, అనూహ్యంగా ఈ ఆందోళన ఇతర రాష్ట్రాలకు విస్తరించింది. వందకు పైగా రైతు సంఘాలు ఈ ఆందోళనలో పాలుపంచుకుంటున్నాయి. గ్రామ బంద్‌లో భాగంగా గ్రామాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులను పంపకూడదని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో మొదటి రెండురోజులు సాధారణంగా గడిచినప్పటికీ, క్రమంగా పట్టణ ప్రాంతాలలో పాలు కూరగాయాల కొరత అధికమవుతున్నది. రైతు సంఘాలు పది రోజుల పాటు బంద్ పాటించాలని పిలుపు ఇచ్చినందు వల్ల వచ్చే రోజులలో రైతుల ఆందోళన ప్రభావం మరింత తీవ్రంగా ఉండవచ్చు. వ్యవసాయరంగంలో సంక్షోభంలో కూరుకుపోయే కొద్దీ రైతుల పరిస్థితి దిగజారి పోతున్నది. పంటకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. నీటి పారుదల సౌకర్యం లేని ప్రాంతాలు అనేకం ఉన్నాయి. చిన్న కమతాల రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. దీంతో రైతు కుటుంబాలలో నిరసన పెల్లుబుకుతూనే ఉన్నది. గతేడాది నిరసనలు తీవ్రతరమయ్యాయి. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. దీంతో ఇప్పుడు మళ్ళా పెద్ద ఎత్తున నిరసన ప్రారంభమైంది. రైతులు ఇంత పెద్దఎత్తున నిరసన చేపడితే జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌ల వైఖరి అత్యంత బాధ్యతారహితంగా ఉన్నది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ ఈ ఆందోళనను టీవీలలో ప్రచారం కోసం చేస్తున్న హడావుడిగా కొట్టిపారేశారు. దేశంలో 12 నుంచి 14 కోట్ల మంది రైతులు ఉన్నారు. ఒక సంస్థలో కొన్ని వందల మంది లేదా వేల మంది ఉంటారు. మీడియా దృష్టిలో పడటానికి ఏదో ఒకటి చేయాలి అన్నారాయన. కేంద్రంలోని మరో పెద్ద మనిషి తమకు రైతుల నుంచి విజ్ఞాపన పత్రం అందలేదని, అది అందితే పరిశీలిస్తామని వ్యాఖ్యానించారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ నిరసన అసలు సమస్యే కాదని తేల్చివేశారు. వారికి ఏ సమస్యలు లేక అనవసర విషయాలపై సమ్మె చేస్తున్నారని, తమ ఉత్పత్తులు అమ్ముకోకపోతే నష్టపోయేది రైతులేనని అన్నారు. దీన్నిబట్టి నాయకులలో రైతుల పట్ల ఉన్న నిర్లక్ష్యం తెలుస్తున్నది. రైతులలో ఆగ్రహం తీవ్రస్థాయికి చేరుకుంటున్న సూచనలు ఏడాది కాలంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఏడాది కిందట మధ్యప్రదేశ్‌లో రైతుల ఆందోళన పెద్దఎత్తున సాగింది. ఈ ఆందోళనలో గతేడాది జూన్ 8వ తేదీన పోలీసు కాల్పులలో ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన జరిగి ఏడాదైన సందర్భంగా మళ్ళా నిరసన చేపట్టాలనే ప్రతిపాదన క్రమంగా పలు రాష్ట్రాలలో విస్తృత ఆందోళనకు దారితీసింది. ఈ సందర్భంగా భారత్ బంద్ చేపట్టాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. ఈ నెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు మహారాష్ట్రలో కూడా రైతుల ఉద్యమం ఊపందుకున్నది. గతేడాదిలో జాట్‌లు, పటీదారులు, మరాఠాలు ఇట్లా దేశంలోని పశ్చిమ, మధ్య రాష్ట్రాలలోని రైతు వర్గాలు ఆందోళనలు సాగిస్తూనే ఉన్నాయి. అయిన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతుల సమస్యల పట్ల పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నది. ఇప్పుడు ఆందోళన సాగుతున్న రాష్ట్రాలలో పంజాబ్ మినహా మిగతావన్నీ బీజేపీ పాలిస్తున్నవే. పంజాబ్‌లోని రైతులు కూడా కాంగ్రెస్ పాలన పట్ల ఆశలు కోల్పోయి ఉన్నారు. అయినా ఈ ఆందోళన ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. మధ్య ప్రదేశ్‌లో రైతులు కాల్పుల్లో మరణించి ఏడాదైన సందర్భంగా కార్యక్రమాలు చేపడుతున్నది. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోవడంలో బీజేపీతో పాటు కాంగ్రెస్ పార్టీ బాధ్యత కూడా ఉన్నది. ఇంతకాలం దేశాన్ని పాలించింది ఈ రెండు పార్టీలే. కాంగ్రెస్ పార్టీకి రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఉంటే, కనీసం పంజాబ్ రాష్ట్రాన్ని ఒక ప్రయోగశాలగా మార్చి ఎన్నో వ్యవసాయ అభివృద్ధి పథకాలు చేపట్టవచ్చు. ఇందుకు ఉదాహరణ తెలంగాణ రాష్ట్రమే. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. రైతు బంధు పథకాన్ని అమలు చేయడం, వ్యవసాయ రూపు రేఖలను మార్చబోతున్నాయి.

# 37వ వార్డులో నవ నిర్మాణ దీక్ష




విశాఖపట్నం : 37వవార్డు పరిధి లో గల ఇందిరానగర్-1 కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం నవనిర్మాణ దీక్ష జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్( ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ శ్రీ గంకల అప్పారావు గారు ముఖ్య అతిధి గా హాజరైనారు .ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరినగర్ -1 గ్రామంలో పర్యటించి మనరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పనితీరు పై ప్రజల అభిప్రాయం అడిగి తెలుసు కున్నారు ప్రజలు బ్రహ్మాండం గా ఉంది అని సంతృప్తి వ్యక్తం చేసారు . అనంతరం ఇందిరానగర్ -1 కమ్యూనిటీ హాల్ నందు ప్రజలతో నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్ని కల ముందు చంద్రబాబు నాయుడు పాదయాత్రలో ప్రజల సమస్యలు అడిగితెలుసుకొని ఎన్నికల మేని ఫెస్టివల్ తయారుచేసి ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడుకే దక్కుతుందని సభా ముఖంగా తెలియజేశారు. 67 ఏళ్ళ వయసులో కూడా నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రములో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రపంచదేశాలు తిరిగి పరిశ్రమలను రాష్ట్ర నికి తీసుకు వస్తున్న ఘనత ఆయనకే దక్కుతుంద్నదని తెలియజేశారు.

బీజేపీ, వైస్సార్సీపీ, జనసేన కుట్ర రాజకీయాలు నమ్మవద్దని రాష్ట్ర ప్రజలు 100శాతం సంతృప్తి గా ఉండాలని పనిచేస్తున్న నారాచంద్రబాబు నాయుడుకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో జన్మభూమి కమిటీ సభ్యులు,రొంగలి మహేశ్వరరావు, జి.వ్.ఎం.సి, సి.ఓ దుర్గ ప్రసాద ,వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ,జి.వ్.ఎం.సి సిబ్బంది, అంగ న్వాడీ టీచర్స్ , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు

## మొక్కలు నాటుదాం , పర్యావరణాన్ని కాపాడుకుందాం : స్వాతి క్రిష్ణారెడ్డి




విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యవర్ణాన్ని కాపాడుదాం మొక్కలు నాటుదాం అనే నినాదంతో మంగళవారం స్వాతీ ప్రొమోటర్స్ సీతమ్మ ధార కార్యా లయం వద్ద మొక్కలు పంపిణీ చేసిన స్వాతీ ప్రొమోటర్స్ చైర్మన్ స్వాతీ క్రిష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...

ప్రతీ వక్కరు పర్యా వరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపదృక్షలు ఎం.బి.ఎన్. సత్యనారాయణ, డి.జి.ఎమ్స్,ఏ. జి.ఎమ్స్,సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న విలేజ్‌మాల్‌లో ఆకస్మిక తనిఖీలు

**- మాల్ నిర్వహణపై సివిల్ సప్లయ్ రాష్ట్ర కమిషనర్ రాజశేఖర్ అసంతృప్తి .....**

**- నిర్వాహకుల లైసెన్స్ లను రద్దు చేయాలని సివిల్ సప్లయ్ అదికారులకు అదేశాలు .......**



కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార ప్రాంతంలో నిర్వహిస్తున్న చంద్రన్న విలేజ్ మాల్ ను సివిల్ సప్లయ్ రాష్ట్ర కమిషనర్ రాజశేఖర్ మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు . ఈమేరకు చంద్రన్న విలేజ్ మాల్ ను సందర్శించిన ఆయన మాల్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మాల్‌లో ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తువులు ఎందుకు అందుబాటులో వుంచడంలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. సందర్శించిన చంద్రన్న విలేజ్ మాల్ ఇరుకుగ వుందని ఇంటువంటి షాప్ కు అనుమతులు ఎలా మంజూరు చేశారని జేసి సృజన ను అడిగారు గతంతో ప్రక్కనే ఉన్న రేషన్ షాప్ ను చూపి అనుమతులు పొందారని జేసి వివరణ ఇచ్చారు . అయితే ఇప్పుడు షాప్ షెటర్ మూసి వెయ్యటం వలన వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని దినిపై చర్యలు చేపడతామన్నారు. చంద్రన్న విలేజ్ మాల్ పై సివిల్ సప్లయ్ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని సివిల్ సప్లయ్ అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య దోరణి ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఈసందర్భంగా సివిల్ సప్లయ్ అధికారులకు హెచ్చరించారు . తక్షణం మాధవధార ప్రాంతంలో ఉన్న చంద్రన్న విలేజ్ మాల్ అనుమతులు రద్దు చేయాలని జేసి సృజన కు సూచించారు . కార్యక్రమంలో డి.ఎస్ .ఓ నిర్మల బాయి, ఎ.ఎస్.ఓ కె.వి. ఎల్ ఎన్ మూర్తి , టీడీపి అదికార ప్రతినిధి సనపల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### సమస్యలు

మానవ మస్తిష్కం ఆందోళనలు, ఆవేదనలు
ఆలోచించకపోతే ఏమీ లేదు
ఆలోచిస్తే అన్నీ సమస్యలమయం
రాజకీయ, ఆర్థిక, విద్య, వైద్యరంగాలు
ఏదైతేనేమి అన్ని రంగాలు అస్తవ్యస్తం
నిరాశ నిస్పృహలు, సమస్యల వెతలు
బడా పరిశ్రమల ధాటికి చిన్న పరిశ్రమలు క్లోజ్
ప్రైవేటు పాఠశాలలు మూతబడ్డాయి
ప్రైవేటు, కార్పొరేటు వైద్యాలయాలు
ధనవంతులకు అందుబాటు, బడుగులకు దూరం
ప్రభుత్వ ఆసుపత్రులులో మందులు కొరత
డాక్టర్ల నిర్లక్ష్యం రోగుల ప్రాణాలు హరీ
ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు కేసులు
'మేడే'లు వస్తుంటాయి, పోతుంటాయి
కార్మికులకు రక్షణ కరువైన కార్మిక చట్టాలు
గ్యారంటీలేని కార్మికుల జీవితాలు
ఉపాధి దొరకని వలస కూలీలు
పాలక పార్టీలు కిరాయి కార్యకర్తలుగా మారారు
ఎటుచూసినా పేదల జీవితం అంధకారమే.

... కవితా రచన
తుంపాల శ్రీరామమూర్తి
సెల్ నెం : 9440260280

## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ఠ ; తిథి : సప్తమి ఉ.6.49; శతభిషం సా.4.28; రా.వ.11.16ల 12.58. | బుధవారం 06-06-2018

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిధునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచు రణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొం టారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ౼టం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.

# ప్రజలకు తీరనున్న మంచినీటి కష్టాలు

**అమృత్ స్కిం ద్వార 24 ఇ7 మంచి నీరు అందించేందుకు జీవీఎంసీ చర్యలు .......**
**348 కోట్ల వ్యయంతో మంచి నీటి సంపులు ఏర్పాటు .......**
**ఆయా ప్రాంతల్లో స్థల పరిశీలన చేసిన ఎన్ .సి.సి ప్రతినిథులు .......**
**నేటి ప్రారంభం కానున్న పనులు ....**

కంచరపాలెం : జీవీఎంసీ ఎన్ .ఏడీ కూడలి నుండి అక్కయపాలెం నర్సింహా నగర్ కూడలి వరకు స్థానిక ప్రజలకు మంచినీటి కష్టాలు తీరనున్నాయి . అదిశగా జీవీఎంసీ అదికారులు చర్యలు చేపట్టారు . అందుకు సంబందించి ఎన్ .సి.సి లిమిటెడ్ కంపెనీతో అమృత్ స్కిం ద్వార 348 కోట్ల తో జీవీఎంసీ ఉప్పందం కుదుర్చుకుంది .

అందుకు సంబందించి ఎన్ .సి.సి కంపేని ప్రతినిధుల బృందం , జీవీఎంసీ నీటి విభాగం అదికారులు మంగళవారం ఉదయం ఆయా ప్రాంతల్లో స్థల పరిశీలన చేశారు . ఈమేరకు అమృత్ స్కిం ద్వార 348 కోట్ల వ్యయంతో ఎన్ .ఏడీ కూడలి నుండి అక్కయపాలెం నర్సింహా నగర్ కూడలి వరకు మొత్తం 9 మంచి నీటి సంపులు , ట్యాంక్ లు ఏర్పాటు చేయనున్నట్లు జీవీఎంసీ ఎగ్జిక్యూటియు ఇంజనియర్ కేశవరెడ్డి తెలిపారు. అందులో బాగంగా శ్యాంతి నగర్ వద్ద 2500 , 2000 కిలో లీటర్ల ట్యాంక్ లు ఏర్పాటు చేయనున్నామని అదేవిదంగా మాధవధార వద్ద 3000, అదే ప్రాంతంలో బ్లాక్ -19 లో 2200 , కిలో లీటర్ల ట్యాంక్ లు ఆర్ .అండ్ .బి కూడలి బ్లాక్-22 100 కిలో లీటర్ల సంపు , అలాగే కప్పరాడ వద్ద 800 , బర్మా క్యాంప్ వద్ద 800 కిలో లీటర్ల ట్యాంక్

అలాగే 50 కిలో లీటర్ల సంపు , ఇందిర నగర్ వద్ద 2200 కిలో లీటర్ల సంపు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు . నేటి నుండి పనులు ప్రారంభం కనున్నాయని రెండేళ్లలో పనులు పూర్తవుతాయని తెలియజేశారు . పనులకు సంబందించి ఎన్ .సి.సి సంస్థ ప్రతినిథులు ఆయా ప్రాంతల్లో చేస్తున్న అభిప్రాయం సేకరణకు సహకరించాలని ఎన్ .సి.సి సంస్థ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటియు ఇంజనియర్ సి.హెచ్ ఏడుకొండలు ఈసందర్భంగా కోరారు.

కార్యక్రమంలో జీవీఎంసీ నీటి విభాగం ఎ .ఈ లు సుబ్బారావు , గణేష్ , ఎన్ .సి.సి సంస్థ జి.ఎం జే .శంకరావు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజులు వైఎస్ ఆర్ కాంగ్రెస్‌దే



అనకాపల్లి : రాబోయేరోజులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవే నని అనకాపల్లి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాధ్ అన్నారు. పట్టణంలోని 31, 32 (నర్సింగరావుపేట) వార్డుల్లో వైఎస్ఆర్ పల్లెబాట కార్యక్రమం జరిగింది. ముందుగా పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అమర్‌నాధ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. పల్లెబాట ద్వారా ప్రజలు పార్టీకి అపూర్వ స్వాగతం పలుకుతున్నారని మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పార్టీకి ప్రతీ ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యిందన్నారు. భారతీయ జనతాపార్టీతో పొత్తు పెట్టుకుని, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని తెలుగుదేశం పార్టీ తీరుపై ద్వజమెత్తారు. ఇకపై వారి ఆటలు సాగవన్నారు. ప్రతీ కార్యకర్త రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయడం కాయమన్నారు. అలాగే మందపాటి జానకిరామరాజు, సూరిశెట్టి రమణఅప్పారావు, తదితరులు ప్రసంగించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు బయపడవలసిన పనిలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అవినీతిని ప్రజలలోకి తీసుకువెళ్తామని, ఈ ఏడాది అంతా పార్టీకోసం కార్యకర్తలు కష్టపడాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు గొర్లి సూరిబాబు, పార్టీ ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, కుందల రామకృష్ణ, జాజుల రమేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రివాడ ఉప సర్పంచ్ భర్త మృతి

కొయ్యూరు : మండలంలోని మర్రివాడ ఉప సర్పంచ్ జల్లి జయలక్ష్మి భర్త దొడ్డవరం గ్రామానికి చెందిన జల్లి పెద్దబ్బాయి(40) అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతనికి చంద్రన్న బీమా వర్తించడంతో మంగళవారం ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ చేతుల మీదుగా వెలుగు అధికారులు తక్షణసాయంగా రూ.5వేలు అందించారు.

## పరవాడ ఫార్మాసిటీలో

### ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




పరవాడ : మండలంలోని జెఎన్‌పిసి ఫార్మాసిటీ పరిశ్రమల వారు మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యాల అయినటువంటి విజయశ్రీ ఆర్గానిక్స్ ,లారస్ ల్యాబ్స్, రక్షిత ఫార్మా, విష్ణుకెమికల్స్, వర్దింట్ ఫార్మా, వసుథ ఫార్మా పరిశ్రమలు పర్యావరణ పరిరక్షణ కాపాడాలని అందుకు అనుగుణంగా ర్యాలీలు నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ మట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలోలు కాల్చవద్దని పర్యావరణాన్ని విషతుల్యం చేయవద్దని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పరిశ్రమ ఉద్యోగులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో ప్లాస్టిక్ నిర్మూలనపై భారీ ర్యాలీ

పరవాడ : ప్రపంచపర్యావరణదినోత్సవ వేడుకుల్లో బాగంగా మంగళవారము నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎన్టీపిసి)దీపాంజలినగర్ లేడిస్ క్లబ్ ఎదురుగాబారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజిజిఎమ్ ఎ.అర్ .మైతి పోల్గోన్నారు. అయనమాట్లడుతూప్లాస్టిక్ వినియోగంవలన వాతావారణంబాగా కాలుష్యంతోనిండిపోతుందనిఇప్పటికైనా ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించాలనిమాన వాళితోపాటుభూమిపైజీవరాశులు ప్రాణాలు కాపాడాల్సినబాధ్యతమనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన వచ్చే అనర్థాలను వివరించారు.అనంతరము షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ హుస్, చర్చ్ ముందు మొక్కలునాటారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికీ జర్నీబ్యాగులు అందజేసారు. ఈ కార్యక్రమంలోజిఎమ్ ఒఅండ్ అమ్ ఎసి సాహు,జిఎమ్ టియస్ సరోజ్ చల్లూరి,ఎజిఎమ్ అర్ శివప్రసాద్, దీపికాలేడిస్ క్లబ్ ప్రెసిడెంట్ స్వాతిమైతి, పిఅర్ ఒ మల్లయ్య మరియు హెచ్ ఒడియస్,డియల్ సి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



అచ్యుతాపురం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరైస్వామి అన్నారు. మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బ్రాండిక్స్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములైనందుకు చాలా ఆనందంగా వుందన్నారు. బ్రాండిక్స్‌లో మొట్టమొదటిసారిగా ప్లాస్టిక్‌ను నిషేధించమన్నారు. ప్లాస్టిక్‌కు సంబంధించిన వాటర్ బాటిల్స్, కవర్స్, గ్లాసులువంటి వాటిని ఉపయోగించరాదని, అందరిచేత ప్రతిజ్ఞ చేయించమన్నారు. నీటి పొదుపు వలన, మొక్కలు నాటడం వలన ఉపయోగాలను, ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కలిగే ముప్పు గురించి ఉద్యోగస్తులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట

### పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సబ్బవరం: ప్రజా సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేసిందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో నవనిర్మాణదీక్ష కార్యక్రమంలో ఎంపీ అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర రూ.10కోట్లు నిధులతో అండర్ డ్రైనేజ్ వ్యవస్థకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణ, మిడతాడ మహలక్ష్మి నాయుడు, ధనిమిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 4వ విడత నవ నిర్మాణ దీక్ష



విశాఖపట్నం : యలమంచిలి మండలంలోని పులపర్తి గ్రామ పంచాయతీలో జరిగిన 4వ విడత నవ నిర్మాణ దీక్ష కార్యక్రమములో భాగముగా మంగళ వారం నాల్గవ రోజు నవ నిర్మాణ దీక్ష కార్యక్రమములో భాగముగా అధికారులతో కలసి పులపర్తి గ్రామాన్ని సందర్శించి, ఎన్.టి.ఆర్. (పి.ఎమ్. ఎ.వై గ్రామీణ)-2016-17 పథకములో నిర్మించిన ఇళ్లను ప్రారంభించి, అనంతరం వివిధ శాఖల అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్లను సందర్శించి, ఐ.సి.డి.ఎస్. వారి ఆద్వర్యములో ఏర్పాటుచేసిన సామూహిక శ్రీమంతాలు మరియు బాలామృతం కార్యక్రమములో పాల్గొనిన యలమంచిలి నియోజక వర్గం శాసన సభ్యులు మరియు విశాఖపట్నం (రూరల్)



జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు గౌ. శ్రీ పంచకర్ల రమేశ్ బాబు గారుసంక్షేమం సాధికారత అనే అంశం పై జరిగిన కార్యక్రమములో పాల్గొనినారు. ఈసందర్భముగా రైతులకు రైతురథం పథకం లో 2 ట్రాక్టర్లను, జింక్ సల్ఫేట్ ఎరువులను మరియు డీజిల్ ఇంజిన్లను,చంద్రన్న భీమా లబ్ధిదారులకు రూ.1,80, 50,000-00 ల చెక్కును పంపిణిచేసి, 280 మంది డ్వాక్రా గ్రూప్ మెంబర్లకు మండల మహిళా సమాఖ్య ద్వారా బ్యాంకు ఋణాలుగా రూ.5,84, 00,000-00ల చెక్కును పంపిణిచేసినారు. 141 బి.పి.ఎల్ కుటుంబాలకు రూ.38,07,000-00 ల చెక్కును, కొత్త గా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రాజెక్టు డైరెక్టర్,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మండల పార్టీ అద్యక్షులు,మరియు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యమే చంద్రన్న ప్రభుత్వం

- మైలవరం నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు మంత్రి ఉమా పెద్దపీట
- రెడ్డిగూడెం మండలంలో 52 డ్వాక్రా సంఘాలకు రూ.3.20కోట్ల రుణాల పంపిణీ
- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కాపు, ఇబిసిలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు రూ.5.71కోట్లు రుణాలు పంపిణీ
- నియోజకవర్గంలో 7వేల ఇళ్ళ పట్టాలు పంపిణీ - త్వరలో మరో 3వేల ఇళ్ళ పట్టాలు సిద్ధం
- నవ నిర్మాణ దీక్ష 4వ రోజు సభలలో మంత్రి దేవినేని ఉమా



రెడ్డిగూడెం/ఇబ్రహీంపట్నం:- కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయమని ఏపి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. మంగళవారం మైలవరం నియోజకవర్గంలో రెడ్డిగూడెం, కొండపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నవ నిర్మాణ దీక్షా సమావేశాల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఇలా అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చంద్రబాబు ప్రభుత్వం పలు కార్పొరేషన్ల ద్వారా పెద్ద ఎత్తున ఋణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో క్రింది కులాల వారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి సంక్షేమ పథకాలు అందినప్పుడే సమాజం పురోగమిస్తుందని చెప్పారు. మహిళా సాధికారితపై మాట్లాడుతూ మహిళలను గౌరవించటం మన సాంప్రదాయంలోనే ఉందని, ఆడపడుచుల పట్ల చులకనగా ప్రవర్తించే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. రెడ్డిగూడెం మండలంలో 52 డ్వాక్రా మహిళ సంఘాలకు రూ.3.20కోట్లు బ్యాంకు లింకేజి రుణాలు అందజేసారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కాపు 533 మంది లబ్ధిదారులకు గతంలోనే రూ.5.31కోట్లు అందజేశారు.

555 మంది లబ్ధి దారులకు కొత్త పింఛన్లు మంజూరు చేసారు. 17 రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ రూ.1.70లక్షలు అందజేసారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7వేల ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు, మరో 3వేల ఇళ్ల పట్టాలను మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో డ్వాక్రా మహిళలకు రూ.1.41కోట్లు బ్యాంకు లింకేజి రుణాలు ఇచ్చారు. ఇలా మైలవరం నియోజకవర్గంలో ప్రతి పల్లెలోని కులాల గణాం కాలను బట్టి మంత్రి ఉమా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను దగ్గరుండిమరీ అందజేయటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా దళారీలకు తావులేకుండా లబ్ధిదారుడికే మేలు చేకూరేలా అమలు చేయటం గమనార్హం.

# కాపు కల్యాణ మండప నిర్మాణం పునఃప్రారంభం

### అగ్రనాయకులకు అందని ఆహ్వానం



పెద్దాపురం: పట్టణంలో నిర్మితమవుతున్న కాపు కల్యాణ మండపం కేవలం కాపు సామాజిక వర్గానికే కాక, అన్ని సామాజిక వర్గాల వారికి ఉపయోగపడే విధంగా వుంటుందని, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోట నరశింహం అన్నారు. స్థానిక బ్యాంకు కాలనీలో నిధుల కొరతతో నిలిచిపోయిన, కాపు కల్యాణ మండప పునఃనిర్మాణానికి పూజచేసి, నరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కాపుల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టి, వారి సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగా ఈ కల్యాణ మండప నిర్మాణం అని అన్నారు. ఈ కాపు కల్యాణ మండప నిర్మాణానికి ఈ సందర్భంగా 25 లక్షలు నిధులు నరశింహం ప్రకటించారు. రాష్ట్రంలో గల అన్ని జిల్లాలో కాపు కల్యాణ మండపాలు నిర్మాణం పూర్తి చేస్తామని, కాపుల సంక్షేమం కొరకు చంద్రబాబు నాయుడు ప్రకటించిన కాపు కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలను కాపులకు అందించడం జరుగుచున్నదని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప అన్నారు. ప్రస్తుత పెద్దాపురం కాపు కల్యాణ మండప పునఃనిర్మాణానికి తనవంతుగా 50లక్షలు నిధులు చినరాజప్ప ప్రకటించారు.

గత 6 సం॥రాల క్రితం పంతం గాంధీమోహన్ శాసనసభ్యులుగా వున్న సమయంలో, అదే ప్రదేశంలో సినీనటుడు చిరంజీవి ఇచ్చిన 15 లక్షల నిధులతో కాకినాడ ఎక్స్ ఎంపీ పల్లంరాజు ఇచ్చిన 10లక్షల నిధులతో, పంతం గాంధీ మోహన్ కాపు కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ నిర్మాణం ఇప్పటికి స్లాబ్ స్థాయివరకు వచ్చి నిలిచిపోయినది. నిధులు లేక ఆగిపోయిన నిర్మాణం ప్రస్తుతం ఎంపి నరశింహం, ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప ఇచ్చిన 75 లక్షల నిధులతో తిరిగి ప్రారంభం అయినదని కాపు సంఘం అధ్యక్షులు జిగిని లక్ష్మణరావు తెలిపారు.

రాష్ట్రంలోనే అత్యంత ప్రధానమైన సామాజిక వర్గం, జిల్లాలో ప్రముఖ కాపు నాయకులు ఉన్నప్పటికి కాపు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీమోహన్, కాపుల కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అతిముఖ్యమైన కాపు కల్యాణ మండప పునఃనిర్మాణ కార్యక్రమంలో లేకపోవడం బాధగా వుందని కాపు నాయకులు అంటున్నారు. అయితే సమయం తక్కువగా వున్నందున వారిని ఆహ్వానించలేకపోయామని నిర్వాహకులు చెబుతున్నారు. ఏదిఏమైనా రాష్ట్రస్థాయి నాయకులకు ఆహ్వానం లేకపోవడం చర్చనీయాంశమైంది.

ఛైర్మన్ రాజా సూరిబాబురాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకాల సుబ్రమణ్యేశ్వరరావు (మాజీ సత్రం ఛైర్మన్), ఎంపీపీ గుడాల రమేష్, కాపు సంఘం నేతలు, ఆత్మ ఛైర్మన్ రాము, కమిషనర్ శేషాద్రి, మున్సిపల్ ఏఇ, డిఎస్‌పి సిహెచ్.రామారావు, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మదీనావల్లికి రూ.25వేలు ఆర్థిక సహాయం చేసిన వైసీపీ నాయకులు



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ 32వవార్డు ముస్లిం తాటిచెట్ల పాలెంకు చెందిన మదీనావల్లి (17) మూడు నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెను పరీక్షించిన వైద్యులు రెండు కిడ్నీలు పాడయ్యాయని శస్త్ర చికిత్సకు రూ.20 లక్షలు ఖర్చు అవుతాయని చెప్పారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆమె తండ్రి అంత ఖర్చు చేసే స్థోమత లేదని దాతలు ఎవరైనా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం తెలుసుకున్న విశాఖ వైసీపీ మైనార్టీ నాయకులు, ఫరూఖీ (రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి) రూ.10,000/-, విశాఖ వైసీపీ ప్రచార కమిటీ ప్రెసిడెంట్ బర్కత్ అలీ రూ.10,000/-, 32వవార్డు వైసీపీ అధ్యక్షులు కె.వి.బాబా రూ.5,000/-లు మొత్తం రూ.25,000/-లు మంగళవారం మదీనావల్లి ఇంటి దగ్గర ఆమెకు అందజేశారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా వ్యక్తిగతమైన రక్షణ కల్పించుకొనండి

**జూన్ నెలలో చేయవలసిన అదనపు లక్ష్యములు**

ఎన్టీఆర్ ఉచిత వైద్య పరీక్షలు : ప్రజలకు ఉచితంగా అనేక వైద్యపరీక్షలు ఆసుపత్రుల్లో చేయబడుచున్నవి. వైద్యసేవలకు వచ్చిన రోగులలో ప్రస్తుతం జిల్లాలో కేవలం 3శాతం మంది మాత్రమే ఈసేవలు వినియోగించుచున్నారు. దీనిని జూన్ నెలలో 9శాతం లక్ష్యంగా నిర్ణయించడమైనది.

**ఎన్టీఆర్ వైద్యసేవ** : ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా ప్రజలందరికి ఉచితంగా ఆరోగ్యసేవలు అందించుట జరుగుతున్నది.

**మలేరియా ప్రణాళిక - అమలు:** మలేరియా వ్యాధి నివారణ కొరకు మొదటి విడత 1146 గ్రామములలో 10శాతం ఎసిఎం పిచికారి చేయడం జరిగింది. ప్రజలు దోమల బారిన పడకుండా దీర్ఘకాలిక క్రిమి సంహారక మందు గల దోమతెరలు సరఫరా చేయడం జరిగింది.

**జూన్ 2018 - మలేరియా వ్యతిరేక మాసోత్సవము:** ప్రభుత్వం జూన్ 2018ని మలేరియా వ్యతిరేక మాసోత్సవముగా నిర్ణయించారు.

ప్రభుత్వం ద్వారా కొన్ని సూచనలు: క్షేత్రస్థాయిలో మలేరియా వ్యాధిపై విస్తృతంగా సర్వే చేసి రోగులను గుర్తించి సత్వర చికిత్స అందించవలెను.

**గిరిజన ప్రాంతంలో** : సంతలలో, మలేరియా వ్యాధి ఉధృతంగా వున్న ప్రాంతంలలో మలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి సత్వర చిక్సిత అందించవలెను. జ్వరం వచ్చిన వెంటనే దగ్గరగా వున్న ఆరోగ్య కేంద్రంలకు వెళ్లి మలేరియా వ్యాధి పరీక్షలు చేయించుకొనవలెను. దోమలు పెరగకుండా చుట్టూ పరిసరాల పరిశుభ్రత, నీరు నిలువ లేకుండా చూసుకొనవలెను.

**జూన్ నెలలో తీసుకొనవలసిన జాగ్రత్తలు**

మలేరియా, డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా వ్యక్తిగతమైన రక్షణ కల్పించుకొనండి. ఎల్లప్పుడూ భోజనం తయారు చేయునప్పుడు, భోజనం చేయుటకు ముందు చేతులు నీటితో కడిగి పరిశుభ్రంగా ఉంచవలెను. విశ్రాంతి తీసుకొన్నప్పుడు, రాత్రి పడుకునే సమయంలో తప్పనిసరిగా దీర్ఘకాలిక క్రిమిసంహారక మందుగల దోమతెరలు వాడవలెను. పరిసరాల పరిశుభ్రత పాటించవలెను. నిర్ణీత కాలంలో బావులలో క్లోరినేషన్ చేయించి క్లోరిన్ కలిపిన నీళ్ళను మాత్రమే వాడవలెను. ఇంటిపైన వాటర్ ట్యాంకులలోను నిర్ణీత కాలంలో క్లోరినేషన్ చేయించుకొనవలెను. దగ్గు, జలుబు మరియు అస్వస్థత సమయంలలో మాస్కులు ధరించవలెను.

## పరుచూరి కార్యాలయానికి పాయకరావుపేట ఎమ్మెల్యే



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యుడిగా పోటీ చేద్దామని ప్రయత్నిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు సమీప బంధువు పరుచూరి భాస్కరారవును మంగళవారం వంగలపూడి అనిత కలవడం చర్చనీయంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించకపోతే ఏదో ఒక పార్టీ నుండి పోటీచేస్తానని, లేకుంటే కనీసం ఇండిపెండెంట్‌గానైనా బరిలో దిగుతానని ప్రకటించి, ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న భాస్కర్, కార్యాలయానికి పాయకరావుపేట ఎమ్మెల్యే వెళ్లి చర్చలు జరపడం విశేషం. బైపాస్ రోడ్డులోని, పరుచూరి కార్యాలయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అనిత వస్తున్న సంగతిని తెలుసుకున్న భాస్కరరావు, స్వాగతం పలికారు. అయితే ఇద్దరి మధ్య ఎటువంటి చర్చలు జరిగాయన్నది తెలియలేదు. పార్టీని విడిచి పెట్టకుండా అధిష్టానం దూతగా పంపిందా లేక ఆమె మర్యాద పూర్వకంగా కలిసారా అనేది స్పష్టం కావడం లేదు ఏది ఏమైనా అనిత పరుచూరితో బేటీ కావడం ఆశక్తి కరంగా మారందనడంలో సందేహం లేదు.

## ఘనంగా ముత్యాలమ్మ పండగ మహోత్సవం

సింహచలం : శ్రీ పైడిమాంబ అమ్మవారి పండగ ఉత్సవం లో భాగంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘణంగా జరిగింది పాత అడివివరం పెద్దింటి వారు నిర్మించిన నూతన అలయం కి ఉదయం నుంచే భక్తులు భారీ ఎత్తున అమ్మ వారి ఫల పుష్పాలు సమర్పించారు సాయంత్రం అనుపుఉత్సవం ఘనంగా జరిగింది.

# మల్లాడి ప్రజలకు ఒకవరం



**మొదటి పేజి తరువాయి :**

సావిత్రినగర్‌లో సుమారు 20 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టి ఇక్కడి నుండి ఓడల ద్వారా ఎగుమతులు, దిగుమతులు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సముద్ర గోదావరిలో మత్స్యసంపదను మత్స్యకారుల జీవనోపాధి కోసం సావిత్రినగర్‌లో నిల్వ ఉంచేలా ఎండబెట్టుకుని 2 కోట్లతో పెద్ద కట్టడాన్ని నిర్మించారు. చేపల వేట చేసుకునే మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ, బోట్లకు, నావలకు సబ్సిడీ రుణాలు, మరమ్మతులకు రుణాలు ఇలా ఎన్నో సదుపాయాలు కల్పించారు. యానాం ప్రజలకు 100 సంవత్సరముల వరకు తాగునీటి ఎద్దడి రాకుండా ధవళేశ్వరం నుండి యానాం వరకు డా.. వైఎస్ఆర్ భూగర్భ పైపు లైను పనులను సుమారు 60 కోట్లతో చేపట్టి అప్పటి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగసామి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే రైతులకు రెండు పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలనే లక్ష్యంతో సుమారు 24 కోట్ల వ్యయంతో లింకింగ్ ఛానల్ భూగర్భ పైపు లైను పనులను పిల్లంక నుండి దరియాలతిప్ప వరకు పనులు చేపట్టారు ఈ పనులు పూర్తి అయితే రైతులకు సాగునీటి కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే ఈ పనులు దాదాపుగా పూర్తికావస్తున్నాయి. యానాంలోని క్రీడాకారుల అభ్యున్నతికి వైఎస్ఆర్ ఇంటర్‌నేషనల్ ఎ.సి. ఇండోర్ స్టేడియం ఏర్పాటుతో అంతర్జాతీయ క్రీడా పోటీలను 2011 లో నిర్వహించి ఎందరో క్రీడాకారులను అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన క్రీడాకారులను తీర్చిదిద్దారు. అలాగే "శాయ్" క్రీడా శిక్షణ కేంద్రం, వసతి గృహాల ఏర్పాటుచేసి క్రిడాకారులను తయారుచేస్తూ అను నిత్యం శిక్షణ ఇస్తూ క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. నేడు అన్ని క్రీడా పోటీలలో బహుమతులు, పతకాలను క్రీడాకారులు కైవసం చేసుకొని యానాంకు ఖ్యాతిని తీసుకువస్తున్నారు. అలాగే 'యానాం'ను ప్రధాన పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రూ. కోట్లు వెచ్చించి పర్యాటకులకు అన్ని ఏర్పాట్లును చేపట్టారు. గౌతమి గోదావరిలో పర్యాటకులు విహరించేలా బోట్లు, స్పీడ్ బోట్లు, మోటార్ బోట్లు, కొత్తరకాల బోట్లు ఏర్పాట్లు చేశారు. ఐలాండ్ భూములు 3లో ఒకటిన్నర కిలోమీటర్ల దూరం మడ అడవులను సందర్శించేలా రూ. 8 కోట్లతో చెక్కల వంతెన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఐలాండ్ భూములు 5లో రూ. 9 కోట్లతో 'గ్రానైట్‌వాక్‌వే', బోంబె హౌస్‌ల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. గోదావరి మధ్యలో పర్యాటకులు కుటుంబ సమేతంగా విహరించేలా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. జి.ఎం.సి. బాలయోగి క్రీడా మైదానంలో స్విమ్మింగ్‌పూల్‌ను ఏర్పాటుచేసి అనునిత్యం స్విమ్మింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు రోజుకి ఒక పాఠశాల చొప్పున శిక్షణ ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం కోచ్‌ల ద్వారా ఎందరో విద్యార్థులకు ఈతలో తర్ఫీదు ఇస్తు జాతీయ పోటీలలో పాల్గొంటున్నారు.

చిన్న జబ్బుచేసిన యానాం నుండి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం పరిపాటిగా వస్తున్నది. యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నచిన్న వైద్య సదుపాయాలు తప్పా పెద్ద స్థాయిలో వైద్య సదుపాయాలు లేని పరిస్థితులు ఉన్నాయి. దీనిని అధిగమించడానికి మంత్రి మల్లాడి పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య



సదుపాయం కల్పించారు. అయినప్పటికీ వేతనాలు తక్కువని యానాం ఆసుపత్రికి వైద్యులురాని పరిస్థితి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు పెంచడానికి వీలులేని పరిస్థితి, ఈ పరిస్థితిని సమూలంగా రూపుమాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి పుదుచ్చేరిలో ఉన్న 'జిప్‌మెర్' ఆసుపత్రి మాదిరిగా యానాంలో జిప్‌మెర్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసారు. సుమారు రూ. 256 కోట్లతో గిరియంపేటలో జిప్‌మెర్ ఆసుపత్రి నిర్మాణానికి సుమారు 50 ఎకరాలను సిద్ధం చేసారు.



యానాంలోని నర్సికాటర్‌లో రూ. 50 కోట్లతో సరిపాలనా కార్యాలయం నిర్మాణానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణ పనులు పూర్తిఅయితే యానాం ప్రధాన ఆరోగ్య కేంద్రంగా ప్రసిద్ధికెక్కనున్నది. యానాం ప్రజలు కాకినాడ, పుదుచ్చేరి వెళ్ళవలసిన పరిస్థితులు ఉండవు, అలాగే ఉన్నత విద్య అయిన ఐఏఎస్, ఐపీఎస్ మరెన్నో ఉన్నత కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు స్థానిక గోపాల్‌నగర్ ముఖ ద్వారంలో మత్స్యశాఖ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని సుమారు రూ. 5 కోట్లతో నిర్మించడానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. ఈ నిర్మాణ పనులు ఈ ఏడాది పూర్తిచేసి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. విజ్ఞాన గనిగా తీర్చిదిద్దాడానికి మంత్రి మల్లాడి ముమ్మరంగా కృషిచేస్తున్నారు. రానున్న కాలంలో పట్టణలోను, దరియాలతిప్ప, ఏటిగట్టు రోడ్డు మార్గంలో రూ. 250 కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు చేపట్టడానికి కేంద్రానికి ప్రతిపాదనలు చేశారు. మంత్రి మల్లాడి రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి ఒక లక్ష్యంతో అనుకున్న పనులు పూర్తిచేయడానికి కేంద్ర రాష్ట్రలలో ఏ ప్రభుత్వాలు ఉన్న ఒప్పించి నిధులు తీసుకురావడంలో అపర చాణిక్యుడిలా వ్యవహరిస్తారు. పట్టుదలకు, సేవకు భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయుడుగా వెలుగొందుతు నిస్వార్థ ప్రజాసేవకుడుగా కీర్తికెక్కారు. చెప్పింది చెయ్యడమే, మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడుగా గుర్తింపు పొందారు. ఇలా అనేక అద్భుత నిర్మాణ పనులతో యానాంకు ఖ్యాతిని తీసుకొచ్చారు. కుటుంబాని, ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజా సేవకే పరితపిస్తున్న మంత్రి మల్లాడి పుట్టిన రోజు వేడుకలను యానాం ప్రజలు జూన్ 6వ తేదీన ఒక వేడుకలు జరుపుకుంటారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కర్ని పేరుపెట్టి పలకరించే మహా నాయకుడు మల్లాడి ఒక్కరే ఇప్పటి వరకు ఇలా ఉన్న నాయకుడిని చూసామని ప్రజలు చెప్పుతు ఉంటారు.

మల్లాడి యానాంలో ఉన్నారంటే ప్రజలు తరలివెళ్ళి పలకరించి సమస్యలను ఆయన దృష్టికి పెట్టి వెళ్ళడం పరిపాటి. ప్రజల కష్టాలను తన బుజస్కంధాలపై వేసుకొని పరిష్కారానికి కృషి చేశారు. ఇలా ఎన్నో పనులు పూర్తి చేసుకుపోతున్న మంత్రి మల్లాడి యానాం ప్రజలకు ఒక వరంలాంటిదని ప్రక్క గ్రామాలు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. స్థానిక జి.ఎం.సి. బాలయోగి క్రీడా మైదానంలో బుధవారం జరగనున్న మంత్రి మల్లాడి పుట్టిన రోజు వేడుకలకు ముస్తాబు అయింది. పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా నెలరోజుల నుండి వివిధ రకాల క్రీడా పోటీలు జరిగాయి. అలాగే మల్లాడి జీవితచరిత్ర కొందరు షార్ట్‌ఫిలిమ్ ప్రదర్శనలకు ఏర్పాటుచేశారు.

ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను మల్లాడి అభిమాన సంఘం ద్వారా ప్రధానం చేయనున్నారు. ఈ వేడుకలలో అతినిరుపేదలకు మంత్రి మల్లాడికి వచ్చిన బహుమతులు అమ్మకం ద్వారా వచ్చిన నగదుతో ఆర్థిక సాయం అందచేయనున్నారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు పుదుచ్చేరి మంత్రిగా రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చేస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్‌సత్తాపార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణ, అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు కొణతల రామకృష్ణ, మాజీ డిజి ఐపిఎస్ అధికారి వి.వి. లక్ష్మీనారాయణ, మాజీ ఐఎఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తిలు హాజరుకానున్నారు. వేడుకలకు యానాం సర్వ సుందరంగా ముస్తాబు అభిమానులు చేస్తున్నారు.









## యానాంలో జిప్‌మెర్ బ్రాంచి ప్రారంభించుటలో

# మల్లాడి కీలకపాత్ర



యానాం : ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అందుకే యానాం ప్రజలు ఆరోగ్యమే తమ ధ్యేయంగా భావించి భారతదేశంలో ప్రముఖ మెడికల్ రీసెర్చి కేంద్రాలలో ఒకటైన జిప్‌మెర్ బ్రాంచిని యానాం మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీసుకొని రావడానికి ఆయన చేసిన ప్రయత్నం వర్ణించలేనిది. ఈయన రాజకీయ ప్రవేశం చేసినప్పటి నుండి యానాం ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారికి ప్రభుత్వం నుండి అనేక పథకాలు అభివబుద్ధి మరియు సంక్షేమ పథకాలు తీసుకొని రావడంలో పాండిచ్చేరిలోనే నెం.1 ఎమ్మెల్యేగా నిలిచారు. యానాంలో అందరికీ కూడు, గూడు, గుడ్డ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. అయితే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించడంలో గత ప్రభుత్వాలు మరియు నాయకులు విఫలమైన సందర్భంలో ఈయన దేశస్థాయి మెడికల్ రీసర్చి సెంటర్ అయిన జిప్‌మెర్ పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్య కేంద్రం పుదుచ్చేరిలో ఉండుటచే కేంద్ర ఆరోగ్య మరియు ప్రధాన మంత్రి వారితో చర్చించి అపరభగీరదుడివలే తపస్సు చేసి మరి ఈ జిప్‌మెర్ బ్రాంచి కార్యాలయాన్ని యానాంలో స్థాపించుటకు పునాది వేసినారు. ఈ జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం యానాం తీసుకొని రావటం ఒకవంతైతే, స్వయంగా ఈయనే రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి పదవిలో ఉండి దీనిని సాధించుట ఈయనకే చెల్లుతుంది. ఈ జిప్‌మెర్ బ్రాంచి కార్యాలయం యానాంలో స్థాపించుటచే 'వైద్యో నారాయణ హరి' వైద్యులు దేవునితో సమానం అన్న హితోక్తి అక్షరాల ఋజువు కానున్నది. ఈ జిప్‌మెర్ బ్రాంచి ఏర్పాటు వల్ల జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణులు యానాం వచ్చి యానాం ప్రజలకు అందుబాటులో ఉండి యానాం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నారు. అనేక రకములైన దీర్ఘ వ్యాధులకు యానాం మరియు పరిసర రాష్ట్రాల ప్రజాలకు వైద్యసేవలు అందించనున్నారు. ఈ విధంగా మన ప్రియతమ నేత పుదుచ్చేరి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు మల్లాడి క్రిష్ణారావు జీవిత ఆశయం, ఆయనకన్న కలలు పేదవారికి మెరుగైన వైద్యం అందించాలన్న తపన ఫలించాలని కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం కార్పొరేటు హాస్పటల్స్‌కి దారపోయకుండా, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చేయుటలో దీని ద్వారా సఫలీకృతుడైయ్యాడని చెప్పవచ్చు.



# పలు గ్రామాల్లో నవనిర్మాణ దీక్షలు



నర్సీపట్నం : నవనిర్మాణ దీక్షలో భాగంగా ఒఎల్‌పురంలో గ్రామంలో నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ముందుగా గ్రామస్థులకు టీవీ ద్వారా వివరించారు. అనంతరం నాలుగేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ బివి.రమణ, సర్పంచ్ లగుడు శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎఇ అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలోని శారదానగర్‌లో నవనిర్మాణ దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, డిఎఫ్ఒ శేఖర్‌బాబు, కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నవనిర్మాణం చేసుకుందాం..రాష్ట్రాభివృద్ధి సాధిద్దాం




కొయ్యూరు : గ్రామస్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం నవనిర్మాణ దిశగా సాగుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివి.ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈ నెల 2 నుండి మండలంలోని అన్ని పంచాయతీల్లో వేర్వేరు అధికారుల టీమ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభమైన నవనిర్మాణ దీక్షల్లో భాగంగా ఆయన మంగళవారం శింగవరంలోనూ దీక్షల్లో పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామస్థాయిలో అభివృద్ధి జరగాలని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవనిర్మాణ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని సమీక్షించుకుంటూనే జరగాల్సిన సామాజిక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు. ప్రజల సమస్యల కొరకు ఈ దీక్షల్లో చర్చించే అవకాశం ఉంటుందన్నారు. వాటిని ఏ రోజుకారోజు పంచాయతీల వారీగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తద్వారా గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, జెడ్‌పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, ఎంపిడిఒ ఇమ్మానుయేల్, తహశీల్దార్ రమాదేవి పర్యవేక్షణలో నాల్గో రోజు దీక్షలు విజయవంతంగా కొనసాగాయి. మండలంలో మూలపేట పంచాయతీ ఏటిడబ్ల్యూఒ శ్రీనివాస్, మఠ్రివాడలో ఎంఇఒ బోడంనాయుడు, బంగారంపేటలో సిడిపిఒ గౌతమి, గదబపాలెం ఏపిఒ కొండబాబు, చింతలపూడిలో ఎంఆర్ఐ కృష్ణమూర్తి, చీడిపాలెం మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి, రాజేంద్ర పాలెంలో వెలుగు ఏపిఎం జె.ఈశ్వరరావు, మంపలో ఎంఆర్ఐ శివ, మిగతా పంచాయతీల్లో ఎఇఒలు, ఎంపిఇఒలు తదితరులు నోడల్ అధికారిగా దీక్షలు సాగుతున్నాయి.

# టిడిపి పాలన అవినీతి మయం

## వై. యస్. ఆర్. కాంగ్రెస్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల



విజయనగరం : చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జిల్లా మొత్తం అవినీతి మయమైందని కోలగట్ల అన్నారు. మంగళ వారం ఉదయం కోలగట్ల నివాసంలో పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు బంగారు దేముడు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విశ్వబ్రహ్మణులు తెలుగు దేశం పార్టీకి చెందిన 25 మంది మరియు 75 మంది తటస్థులు కలిపి 100 కొత్తగా ఎమ్మెల్సీ, వై.యస్.ఆర్. కాంగ్రెస్ ఉత్త రాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని కోలగట్ల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరినవారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

జిల్లాలో అవినీతి రాజ్యమేలుతుందని ఇళ్లు, పించను, రేషన్ కార్డు, ఋణం ఏది కావాలన్నా తెలుగుదేశం నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రతి పనికీ డబ్బులు సమర్పించుకోవలసి వస్తుంది ఎద్దేవా చేశారు. విజయనగరం నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏలాంటి అవసరం వచ్చినా తన ఇంటికి రావచ్చన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు రామోజు బ్రహ్మనందం, తమిడి తవిటి రాజు, సింహాద్రి వేణుగోపాల్, కిరిమెల్ల కిషోర్ కుమార్, తోలేటి సంతోష్, సురేష్, గోవింద, కాకినాడ గున్నేశ్వర రావు, మానేపల్లి ఆదినారాయణ, చిలకల పూడి రాజు, సంతోష్, రవి తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమం లో నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, సీనియర్ కౌన్సిలర్ యస్.వి.వి. రాజేష్, యువజన నాయకులు గుడిశె ఈశ్వర్ కౌశిక్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొద్దాన అప్పారావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మారం బాల బ్రహ్మరెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు అల్లు చాణక్య, మారోజు శ్రీను, రెడ్డి గురుమూర్తి, తాడ్డి సురేష్, గాదం మురళీ, నామాల సర్వేశ్వరరావు, పట్నాన పైడిరాజు, కిలారి రాంబాబు, రెడ్డి ఆదినారాయణ, బూడి నాగ శంకర్, ఉప్పాడ సురేష్ రెడ్డి, గోవిందు, వేముల శివ ప్రసాద్, గంధ్రేటి సన్యాసిరావు, బొద్దూరు లక్ష్మణరావు, సింగ్, వైగేరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# భావ వ్యక్తీకరణకు ఉత్తమ సాధనం సాహిత్యం

విజయనగరం: భావ వ్యక్తీకరణకు ఉత్తమ సాధనం సాహిత్యమని చివుకుల శ్రీలక్ష్మి ప్రముఖ రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి అన్నారు. మహారాజా సంస్కృత కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సాహిత్యంతో సమాజాన్ని జాగృతం చేసిన గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని, రేపటి తరానికి మార్గదర్శకులు ఉండాల్సిన యువత శతక పద్యాలతో నడవడికను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజయనగరం సాహిత్యం, వైభవం గురించి వివరించారు. కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్నహైందవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత బుచ్చిబాబు, 23వ వార్డు కౌన్సిలర్ మేకా అనంతలక్ష్మి, ఎస్ వి ఎన్ హొటల్స్ అండ్ రిసార్ట్స్ డైరక్టర్ జి.జ్యోతి, ఉడత్తు సుశీల, ఎస్ గిరిజా ప్రసన్న తదితరులు చివుకుల శ్రీలక్ష్మిని ఘనంగా సత్కరించారు.

**విఆర్‌ఓ నుంచి విఆర్ఏ...**

చీపురుపల్లి మండలంలోని రావివలస క్లస్టర్‌లో విఆర్ఓగా పనిచేస్తున్న సి.హెచ్.పైడితల్లిని క్రమశిక్షణా చర్యల్లో భాగంగా విఆర్ఏగా రివర్షన్‌చేసామని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. విఆర్ఓ విధులకు సక్రమంగా హాజరుకానందున ప్రజలకు, పరిపాలనాపరంగా ఇబ్బందులు కలించినందుకే రివర్షన్ చేయడమైందని ఆయన తెలిపారు.

# యానాం యువతరానికి కరదీపిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞానభవనం




యానాం : పేద, బడుగు వర్గాల అభ్యున్నతి, సుస్థిర రాజకీయ ప్రగతి లక్ష్యాలుగా 25 ఏళ్ళ క్రితం రాజకీయ రంగప్రవేశం చేసిన ప్రస్తుత పుదుచ్చేరి ఆరోగ్యశాఖామాత్యులు మల్లాడి క్రిష్ణారావు ఎస్సీల కోసం నిరుపమానమైన సేవలందిస్తున్నారంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు, యానాంలోని ఎస్సీ పేటలను అన్ని వసతులు గల అందమైన గ్రామాలుగా అభివృద్ధి చేసిన దీక్షాదక్షుడైన మల్లాడి ఇపుడు యువతరం పోటీ పరీక్షలకు సిద్ధమవడం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవనాన్ని నిర్మింపచేస్తున్నారు. నిరుపయోగంగా మారిన అంబేద్కర్ నగర్ చెరువును బుద్ధాపార్కు వంటి ఆధ్యాత్మిక దర్శనీయ ప్రదేశంగా మలిచిన రూపశిల్పి మల్లాడి. అదేవిధంగా మత్స్యశాఖ కార్యాలయం ప్రాంగణం వెనుకగల చెరువుల్ని సద్వినియోగం చేస్తు అద్భుతమైన విజ్ఞాన కేంద్రంగా నిర్మింపచేస్తున్న వైనం అభినందనీయం, నేటి మార్పులకు అనుగుణంగా విజ్ఞాన భవనం పేరిట పరీక్షల శిక్షణ కేంద్రం నిర్మాణానికి రూ. 4.15 కోట్లు నిధులు మంజూరుచేయించారు. 200 మంది యువతకు శిక్షణ, పఠనానికి తగిన వసతులు ఇక్కడ ఏర్పాటుకానున్నాయి. చక్కని ఆకృతిలో జరుగుతున్న ఈ నిర్మాణం పూర్తయితే అహ్లాదకరంగా ఉండే వాతావరణంతో ఇక్కడ మరో అంబేద్కర్ విగ్రహం వస్తుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 14న విజ్ఞాన కేంద్రం ప్రారంభించే లక్ష్యంతో భవన నిర్మాణం చురుకుగా సాగుతుంది. పుదుచ్చేరి బీచ్‌రోడ్‌లోని అంబేద్కర్ మణిమండపంకు ధీటుగా నిర్మింపచేయడానికి మల్లాడి అహర్నిశలూ ఈ కట్టడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొడతాం

- ప్రపంచ పర్యావరణదినం సందర్భంగా భారీ ర్యాలీ
- ప్రజల భాగస్వామ్యం, చైతన్యవంతంతోనే ప్లాస్టిక్‌ను పారద్రోలుదాం
- జి.వి.యం.సి, పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ర్యాలీ
- ప్రజలు గెడ్డలు, కాలువలలో ప్లాస్టిక్ వేయవద్దు
- ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను రూపొందించాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్




విశాఖపట్నం: ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "బీట్ ప్లాస్టిక్" అంశంతో జివియంసి , పోల్యూషన్ కంట్రోల్ బోర్డులు సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ ని కమిషనర్ హరినారాయణన్ కాళీమాత టెంపుల్ వద్ద మంగళ వారం ప్రారంభించారు.

ఈ సంద ర్భంగా వివిధ విభాగాలు, ఐ.టి సంస్థలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఆసుపత్రులు, ఐ.టి.సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్న ర్యాలీని ఆయన ప్రారం భించారు. ప్రజలు కాలువలు, గెడ్డలలో ప్లాస్టిక్, ప్లాస్టిక్ సంచులను వేయరాదని పిలుపునిచ్చారు. ఇటీవల వర్షాలకు ప్లాస్టిక్ బీచ్‌లలో నిండిపోయి ఇబ్బందికరంగా మారినట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, చైతన్యవంతం తోనే ప్లాస్టిక్‌రహిత నగరంగా విశాఖను రూపొందించాలని హితవు పలికారు. కాళీమాత టెంపుల్ నుండి వై.యం.సి.ఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ చీఫ్ భాస్కరరావు, హెచ్‌పిసిఎల్ పిఆర్ఓ శర్మ, సి.యం.ఓ.హెచ్ డా. ఏ.హేమంత్, వివిధ విభాగాల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా శ్రీ కుంచుమాంబ మహోత్సవం

కంచరపాలెం: జీవీఎంసీ 41 వ వార్డుపరిధి 104 కూడలి వద్ద కొలువై ఉన్న కుంచుమాంబ దుర్గాలమ్మ పండుగ మహోత్సవాల్లో పాల్గున్న వైసీపీ 40వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి దర్శించుకున్నారు. వేకువ జాము నుండి భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మ వార్లకు విషేష పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు, నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు . భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు . ప్రసాదం పంపిణీ చేసారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకర్షించాయి


| | |
|---|---|
| వైజాగ్ | : శారద AC DTS |
| వైజాగ్ | : వెంకటేశ్వర AC DTS |
| వైజాగ్ | : శ్రీ కన్య AC DTS మార్నింగ్‌షో |
| వైజాగ్ | : CMR ఐనాక్స్ (10.10am, 2.15pm, 7.40pm, 10.50pm) |
| వైజాగ్ | : వరుణ్ ఐనాక్స్ (10.10am, 4.30pm, 7.15pm, 10.00pm) |
| వైజాగ్ | : చిత్రాలయ ఐనాక్స్ (10.15am, 1.00pm, 7.25pm, 10.10pm) |
| వైజాగ్ | : ముక్తాస్ ఎ2 (10.15am, 1.15pm, 4.15pm, 10.20pm) |
| గాజువాక | : శ్రీకన్య స్క్రీన్-2 AC DTS |
| గోపాలపట్నం | : సౌజన్య AC DTS |
| పెద్దగంట్యాడ | : అరుణ AC DTS |
| కూర్మన్నపాలెం | : అన్నపూర్ణ AC DTS రోజూ 2 ఆటలు |
| షీలానగర్ | : STBL స్క్రీన్-2 AC DTS (OUT DOOR) |
| షీలానగర్ | : STBL స్క్రీన్-3 AC DTS (OUT DOOR) |
| పెందుర్తి | : నటరాజ్ స్క్రీన్-1 AC DTS |
| విజయనగరం | : లీలామహల్ AC DTS |
| విజయనగరం | : NCS ఐనాక్స్ (10.00am, 12.35pm, 7.50pm) |
| శ్రీకాకుళం | : కిన్నెర కాంప్లెక్స్ AC DTS |
| అనకాపల్లి | : వెంకటేశ్వర మూవీమార్ట్ AC DTS |
| నర్సీపట్నం | : శ్రీకన్య కాంప్లెక్స్ AC DTS |
| అచ్యుతాపురం | : STBL స్క్రీన్-2 AC DTS |
| బొబ్బిలి | : వెంకట కృష్ణ AC DTS |
| పలాస | : వెంకటేశ్వర AC DTS |
| రాజాం | : అప్సర AC DTS |
| పార్వతీపురం | : సౌందర్య AC DTS |
| చిట్టివలస | : గణేష్ AC DTS |
| చోడవరం | : సాయిలక్ష్మి AC DTS |
| పాయకరావుపేట | : గౌతమ్ DTS |
| నరసన్నపేట | : లక్ష్మి AC DTS |
| కొత్తవలస | : రాజా AC DTS |
| చీపురుపల్లి | : విష్ణు AC DTS |
| యలమంచిలి | : తులసి AC DTS |
| సాలూరు | : శ్రీ లక్ష్మి AC DTS |
| టెక్కలి | : భవాని DTS |
| గజపతినగరం | : వెంకటేశ్వర AC DTS |
| ఇచ్ఛాపురం | : పూర్ణ AC DTS |
| నెల్లిమర్ల | : సాయి సుభద్ర DTS |
| కొత్తూరు | : ఉమాశంకర DTS |
| పొందూరు | : ఎం.పి.బాలాజి AC DTS |
| వేములపూడి | : వెంకటేశ్వర AC DTS |
| అడ్డురోడ్డు | : లక్ష్మీ నరసింహ AC DTS |
| కె.డి.పేట | : స్వామి సత్యనారాయణ DTS |
| కొత్తకోట | : రవిటాకీస్ DTS |
| సోంపేట | : తిరుమల DTS |
| పైడిభీమవరం | : వెంకటరమణ AC DTS |
| భోగాపురం | : గోపాలకృష్ణ AC DTS |
| పూసపాటిరేగ | : సాయికృష్ణ AC DTS |
| ఆమదాలవలస | : శ్రీదేవి AC DTS |

'రాజుగాడు' కథ దర్శకుడు మారుతి అందించాడు.



తప్పక చూడండి! మీరు నవ్వడం ఖాయం!!

' వినాయకా నీ మూర్తికే మా మొదటి ప్రణామం ' సాయిబాబా పాటను మీ థియేటర్‌లో చూపించాలనుకునేవారు మమ్ము సంప్రదించండి.

రాజుగాడు

RAMABRAHMAM SUNKARA SANJANA REDDY
KISHORE GARIKIPATI AJAY SUNKARA LAKSHMAN REDDY
GOPI SUNDAR B.RAJAASEKAR M.R.VARMA KRISHNA MAYA SAI DASAM

రిలీజ్ : శ్రీ శ్రీసాయిలక్ష్మి ఫిలిమ్స్, వైజాగ్.


# తుమ్మపాల కోసం దశలవారీ పోరాటం

## మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



అనకాపల్లి ... తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ మనుగడ కోసం దశల వారీ పోరాటం ప్రారంభించనున్నట్లు విశాఖ రైతు సమాఖ్య వ్యవస్థాపకులు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ప్రకటించారు. మంగళవారం తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు రైతులతో మాట్లాడారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని రానున్న క్రషింగ్‌కు సిద్ధం చేయాలన్నారు. అంతే కాకుండా ఆదునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. లేకుంటే రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రకటించారు. ప్రభుత్వం సహకార రంగ సుగర్ ఫ్యాక్టరీలను నిర్విర్యం చేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. ప్రైవేట్ కరణకు పూనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఆదునీకరణకు అవసరమైన 7 కోట్ల రూపాయల నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇటువంటి వాటికి ప్రభుత్వం యొక్క అనుమతి కూడా అవసరం లేదని కలెక్టర్ చొరవ తీసుకోవచ్చని చెప్పారు. గతంలో కూడా ఫ్యాక్టరీ ప్రైవేటీ కరణకు పూనుకోవద్దని ముఖ్యమంత్రికి చెప్పినప్పటికీ వినిపించుకోకపోవడం వలన సుమారు 25 సీట్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక కూడా అదే దోరణి అవలంభిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఆదునీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతు ప్రయోజనాల కోసం పనిచేయాలని అన్నారు. అంతేకాకుండా కార్మికులకు రావలసిన 14 కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఫ్యాక్టరీల సంక్షేమ నిధుల నుంచి బకాయిలను చెల్లించి ఫ్యాక్టరీని తిరిగి నడపడం పెద్ద కష్టం కాదన్నారు. తమ లక్ష్యాన్ని సాదించడంపై రైతులు, కార్మికులు, దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సుగర్ ప్యాక్టరీల అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిన ఆ నిధులను ఖర్చు చేయకపోవడం సమంజసం కాదన్నారు. ముందుగా, ఫ్యాక్టరీ పరిసరాలను పరిశీలించారు. కార్మికులతో మాట్లాడారు. సిపిఎం నాయకులు ఏ బాలకృష్ణ, సిపిఐ నాయకులు కోరిబిల్లి శంకరరావు, ప్రజా రాజకీయ వేదిక కన్వినర్ కనిశెట్టి సురేష్‌బాబు, బొడ్డపాటి చినరాజారావు, కొణతాల శ్రీను, ఏవి నూకేశ్వరరావు, ఆళ్ల ప్రవీణ్, విల్లూరి రాము, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు రైతులు, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం....

## వాయు సైనికుల పిలుపు

విజయనగరం: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలకానందకాలనీలో (కంటోన్మెంట్) , మరియు గంట్యాడ మండలం నందాం గ్రామంలో పలు పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భారీ సంక్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఇదిలావుండగా మాజీ భారతీయ వాయు సైనికులు కంటోన్మెంట్ ప్రాంతంలోమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నాలుగెస్సుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పుడమితల్లికి గర్భశోకం కలిగించవద్దు

విజయనగరం: పుడమితల్లికి గర్భశోకం కలిగించవద్దని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105,జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా గురజాడ పబ్లిక్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు మన ప్రగతికి మెట్లు అని, సృష్టిలో ప్రతీ జీవరాశికి ఒక పాత్ర ఉంటుందని, రేడియేషన్ వలన పిచ్చుకలు కనుమరుగయ్యాయని, వాటిని కోల్పోతే సమతుల్యత దెబ్బ తింటుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కున్న చందంగా ఉంటుందని అన్నారు.




● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com